జాతీయ తెలుగు దినపత్రిక

# ప్రజాజ్యోతి

ప్రతి అక్షరం ప్రజల కోసం

రంగారెడ్డి | గురువారం 30 జూలై 2026 | సంపుటి : 17 | సంచిక :05 | పేజీలు : 8 | వెల : 1/-

RNI NO.APTEL/2010/36516

విక్రం సంవత్సరం – పింగళ 2081, ఆషాఢము 3 ఇండియన్ సివిల్ క్యాలెండర్ – 1946, ఆషాఢము 17 పుర్ణిమంతా – 2081, ఆషాఢము 16 అమాంత – 2081, ఆషాఢము 3 తిథి శుక్లపక్షం తదియ నక్షత్రం పుష్యమి

Published from RANGAREDDY, WARANGAL, KAMMAM, NALAGONDA http://www.prajajyothinews.com Mail: prajajyothidaily@gmail.com

WANTED

గత 15 సంవత్సరాలుగా ప్రజల మన్ననలు పొందుతూ ప్రజల సమస్యలే ధ్యేయంగా పోరాడుతున్న "ప్రజాజ్యోతి" జాతీయ దినపత్రికకు తెలంగాణ మరియు ఆంధ్రప్రదేశ్ వ్యాప్తంగా జిల్లా స్టాఫ్ రిపోర్టర్, నియోజకవర్గ ఇంఛార్జీలు మరియు మండల రిపోర్టర్లు కావలెను.

అనుభవం కలిగిన రిపోర్టర్లు మరియు చక్కటి వార్తలు రాయగలిగే కొత్తవారికి కూడా అవకాశం కల్పించబడును.

ప్రజాజ్యోతి

సంప్రదించవలసిన నెంబర్లు

9440231967, 7989694528




# ఆ ప్రాజెక్టులకు లైన్ క్లియర్

**పాలమూరు-రంగారెడ్డి, సీతమ్మ సాగర్, గౌరవెల్లి, దిండి ప్రాజెక్టులకు సుప్రీం ఊరట**

**పాత అనుమతులకు రక్షణ.. కొత్త దరఖాస్తులపై ఇక నిషేధం**

**2021 నాటి 'పోస్ట్ ఫ్యాక్టో'ఆఫీస్ మెమోరాండం రద్దు చేసిన సీజేఐ ధర్మాసనం**

**భారీ ప్రజాప్రయోజనాలుంటే నోటిఫికేషన్ ద్వారానే మినహాయింపులు**

పర్యావరణ అనుమతుల (ఈసీ) విషయంలో సుప్రీంకోర్టు వెలువరించిన తాజా తీర్పు తెలంగాణ రాష్ట్రానికి భారీ ఊరటనిచ్చింది. పర్యావరణ అనుమతులు తీసుకోకుండా పనులు ప్రారంభించిన భారీ ప్రాజెక్టులకు వెనుకటి తేదీతో (ఎక్స్--పోస్ట్ ఫ్యాక్టో) అనుమతులు మంజూరు చేయడానికి కేంద్ర ప్రభుత్వం 2021లో జారీ చేసిన ఆఫీస్ మెమోరాండం (ఓఎం)ను అత్యున్నత న్యాయస్థానం బుధవారం రద్దు చేసింది. అయితే గతంలో ఉన్న అనిశ్చితి, ప్రాజెక్టుల్లో ఇమిడి ఉన్న ప్రజాధనాన్ని పరిగణనలోకి తీసుకుని ఈ తీర్పు భవిష్యత్తుకు మాత్రమే (ప్రాస్పెక్టివ్ ఎఫెక్ట్) వర్తిస్తుందని స్పష్టం చేసింది. దీంతో పాత అనుమతులకు రక్షణ లభించి, తెలంగాణలో నిలిచిపోయిన పలు కీలక సాగునీటి ప్రాజెక్టుల నిర్మాణానికి ఉన్న న్యాయపరమైన అడ్డంకులు తొలగిపోయాయి. గతంలో పర్యావరణ అనుమతుల విషయంలో ఎదురైన న్యాయపరమైన చిక్కుల వల్ల పాలమూరు--రంగారెడ్డి, సీతమ్మ సాగర్, గౌరవెల్లి రిజర్వాయర్, దిండి ప్రాజెక్టుల నిర్మాణం నిలిచిపోయింది. సుప్రీంకోర్టు తాజా తీర్పుతో ఈ ప్రాజెక్టులకు మార్గం సుగమమైంది. పాత అనుమతులు రద్దు కాకపోవడం, భవిష్యత్తులో ప్రజా ప్రయోజనాల దృష్ట్యా చట్టబద్ధమైన నోటిఫికేషన్ ద్వారా మినహాయింపులు పొందే అవకాశం ఉండటం రాష్ట్ర సాగునీటి రంగానికి వరంగా మారింది. వనశక్తి వర్సెస్ యూనియన్ ఆఫ్ ఇండియా కేసులో ప్రధాన న్యాయమూర్తి (సీజేఐ) జస్టిస్ సూర్యకాంత్, జస్టిస్ జాయ్‌మాల్య బాగ్చి, జస్టిస్ విపుల్ పంచోలితో కూడిన ధర్మాసనం ఈ కీలక తీర్పు వెలువరించింది. భారీ ప్రాజెక్టుల నిర్మాణాలకు ముందస్తుగా అనుమతులు తీసుకోవడం ప్రాథమిక నిబంధన అని తేల్చిచెప్పింది. ముందస్తు అనుమతులు లేని ప్రాజెక్టులను క్రమబద్ధీకరించేందుకు కేంద్రం 2021లో జారీ చేసిన ఓఎం ఒక శాశ్వత మార్గాన్ని ఏర్పాటు చేసిందని ధర్మాసనం తప్పుబట్టింది. పర్యావరణ పరిరక్షణ చట్టం--1986, ఈఐఏ నోటిఫికేషన్--2006 నిబంధనలను పరిపాలనా ఉత్తర్వు ద్వారా తొలగించడం చట్టసమ్మతం కాదని చెప్పింది. ఏ ప్రాజెక్టులకు మినహాయింపు ఇవ్వాలనే దానిపై స్పష్టమైన ప్రమాణాలు లేకపోవడం రాజ్యాంగంలోని ఆర్టికల్ 14 (సమానత్వపు హక్కు), ఆర్టికల్ 21 (జీవించే హక్కు, స్వచ్ఛమైన పర్యావరణం)ల ఉల్లంఘనే అని స్పష్టం చేసింది.

**నోటిఫికేషన్ ద్వారానే మినహాయింపులు**


ముందస్తు అనుమతి నిబంధన ప్రాథమికమైనప్పటికీ, అత్యంత అరుదైన, భారీ ప్రజాప్రయోజనాలతో ముడిపడి ఉన్న ప్రాజెక్టుల విషయంలో చట్టంలోని సెక్షన్ 3 కింద పరిమిత కాలానికి ప్రత్యేక మినహాయింపు నోటిఫికేషన్లు జారీ చేసే అధికారం కేంద్రానికి ఉంటుందని ధర్మాసనం చెప్పింది. ప్రజాప్రయోజనాల దృష్ట్యా అత్యవసర ప్రాజెక్టులను క్రమబద్ధీకరించడానికి చట్టబద్ధమైన నోటిఫికేషన్ తీసుకురావాలి తప్ప, దొడ్డిదారిన ఆఫీస్ మెమోల ద్వారా అనుమతులు మంజూరు చేయడం చెల్లదని చెప్పింది. వివిధ కేసుల్లో గతంలో ఇచ్చిన తీర్పుల వర్తింపుపై సుప్రీంకోర్టు స్పష్టతనిచ్చింది. కామన్ కాజ్ (2017), అలెంబిక్ ఫార్మాస్యూటికల్స్ (2020) కేసుల్లో ముందస్తు పర్యావరణ అనుమతి ఆవశ్యకతను సమరి?థంచిన విషయాన్ని గుర్తుచేసింది. పహ్వా ప్లాస్టిక్స్ (2022), డి.స్వామి (2022) కేసులు నిర్దిష్ట పరిస్థితుల్లో ఇచ్చినవని, వాటిని సాధారణ సూత్రాలుగా పరిగణించలేమని తెలిపింది. పర్యావరణ చట్టాలు పోస్ట్ ఫ్యాక్టో అనుమతులకు వీలు కలి?పస్తాయంటూ ఎలక్ట్రోస్టీల్ స్టీల్స్ (2021) కేసులో చేసిన వ్యాఖ్యలు చట్టపరంగా తప్పుడు వ్యాఖ్యానమంటూ వాటిని తప్పుబట్టింది. అయితే 2017లో ఇచ్చిన వన్--టైమ్ మినహాయింపు నోటిఫికేషన్ చెల్లుబాటును మాత్రం అంగీకరించింది.

**కీలక ఆదేశాలివీ..**

పాత అనుమతులకు రక్షణ: 2017 నోటిఫికేషన్ లేదా 2021 ఓఎం కింద ఇప్పటికే పొందిన పర్యావరణ అనుమతులు చెల్లుబాటులోనే ఉంటాయి. వాటిపై చట్ట ప్రకారం విడిగా సవాళ్లు వస్తే తప్ప రద్దు కావు. కొత్త దరఖాస్తులపై నిషేధం: ఈ విధానాల కింద ఇకపై ఎలాంటి కొత్త దరఖాస్తులను స్వీకరించరాదు. భవిష్యత్తులో కార్యనిర్వాహక ఉత్తర్వుల ద్వారా ఎక్స్--పోస్ట్ ఫ్యాక్టో అనుమతులు ఇవ్వకూడదు. పెండింగ్ దరఖాస్తుల పరిశీలన: పాత ఉత్తర్వుల వల్ల పెండింగ్‌లో ఉన్న లేదా తిరస్కరించిన దరఖాస్తులను తీర్పులోని పేరా 79లో పేర్కొన్న నిబంధనల ప్రకారం అధికారులు పరిశీలించాలి. ఆర్టికల్ 142 అధికారాలు: సంపూర్ణ న్యాయం అందించేందుకు రాజ్యాంగంలోని ఆర్టికల్ 142 ప్రకారం సుప్రీంకోర్టుకు ఉన్న విశేషాధికారాలకు ఈ తీర్పు అడ్డంకి కాదు.

? అప్పీళ్ల పరిష్కారం: మద్రాస్ హైకోర్టు తీర్పును సవాలు చేస్తూ దాఖలైన సివిల్ అప్పీళ్లను కోర్టు కొట్టివేసింది. తమిళనాడు ప్రభుత్వం దాఖలు చేసిన అప్పీల్‌ను తాజా తీర్పుకు అనుగుణంగా పరిష్కరించింది.

## టిమ్స్ ఆసుపత్రి పనులు వెంటనే పూర్తి చేయాలి



బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కే.టి. రామారావు ఆదేశాల మేరకు తెలంగాణ స్టేట్ బేవరేజెస్ కార్పొరేషన్ మాజీ చైర్మన్, కంటోన్మెంట్ నియోజకవర్గ మాజీ ఎమ్మెల్యే అభ్యర్థి గజ్జెల నాగేష్ అల్వాల్‌లో నిర్మాణంలో ఉన్న టిమ్స్ ఆసుపత్రిని బుధవారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు దూరదృష్టితో ప్రారంభించిన ఈ ప్రతిష్టాత్మక ఆరోగ్య ప్రాజెక్టు బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో సుమారు 90 శాతం నిర్మాణ పనులు పూర్తయ్యాయని పేర్కొన్నారు.



## కాంగ్రెస్ పాలనలో అభివృద్ధి పథంలో కుత్బుల్లాపూర్ నియోజకవర్గం

కుత్బుల్లాపూర్ నియోజకవర్గ పరిధిలోని గాజులరామారం డివిజన్ లోని రొడా మేస్త్రి నగర్ లో రూ.31 లక్షల వ్యయంతో చేపట్టనున్న అంతర్గత సీసీ రోడ్ల నిర్మాణ పనులకు, అలాగే సుభాష్ చంద్రబోస్ నగర్--ఏలో సుమారు రూ.62 లక్షల వ్యయంతో మంజూరైన అంతర్గత సీసీ రోడ్డు నిర్మాణ పనులకు స్థానిక మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలం గౌడ్ శంకుస్థాపన చేసి పనులను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ఇంత పెద్ద మొత్తంలో నిధులు మంజూరు చేసి అభివృద్ధి పనులకు సహకరించిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి , జిల్లా ఇన్‌చార్జ్ మంత్రి శ్రీధర్ బాబు కృతజ్ఞతలు తెలిపారు. గత పదేళ్ల బిఆర్ఎస్ పాలనలో కుత్బుల్లాపూర్ నియోజకవర్గం అభివృద్ధిలో వెనుకబడిందని, ముఖ్యంగా వర్షాకాలంలో కాలనీల్లో వర్షపు నీరు నిల్వ ఉండటంతో ప్రజలు అనేక ఇబ్బందులు ఎదుర్కొన్నారని విమర్శించారు. ఈ సీసీ రోడ్ల నిర్మాణంతో ఆయా ప్రాంతాల ప్రజలకు మెరుగైన రవాణా సౌకర్యం కలుగుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ రోడ్ల నిర్మాణానికి నిధులు మంజూరు చేయించడంలో కృషి చేసిన మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలం గౌడ్‌కు స్థానికులు కృతజ్ఞతలు తెలిపారు.

## పోలీస్ స్టేషన్‌ను తనిఖీ చేసిన జిల్లా ఎస్పీ

వికారాబాద్ జిల్లా మోమిన్‌పేట్ పోలీస్ స్టేషన్‌ను జిల్లా ఎస్పీ స్నేహ మెహ్రా అకస్మికంగా తనిఖీ చేశారు. వార్షిక తనిఖీలు భాగంగా వచ్చిన జిల్లా ఎస్పీ స్నేహమేహ్రా కు వికారాబాద్ డీఎస్పీ అంజయ్య బొకే అందజేసిస్వాగతం పలికారు. తదుపరి పోలీసు సిబ్బంది ఎస్పీకి గౌరవ వందనం చేశారు. విధి నిర్వహణలో ఉన్న పోలీస్ సిబ్బంది క్రమశిక్షణ, విధి నిర్వహణపై అరా తీశారు. యూనిఫాం నిర్వహణ తదితర అంశాలను ఎస్పీ పరిశీలించారు. పోలీసు సిబ్బంది ఎప్పుడు క్రమశిక్షణతో పాటు విధులు నిర్వర్తించడంలో అలసత్వం వహించకుండా ప్రజలతో మర్యాదపూర్వకంగా వ్యవహరించాలని సూచించారు.



# కాంగ్రెస్ పాలనలో అభివృద్ధి పథంలో కుత్బుల్లాపూర్ నియోజకవర్గం

**93 లక్షల రూపాయల నిధులతో సిసి రోడ్ల నిర్మాణానికి శంకుస్థాపన చేసిన - మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలం గౌడ్**

**కుత్బుల్లాపూర్ జులై 29(ప్రజా జ్యోతి )** కుత్బుల్లాపూర్ నియోజకవర్గ పరిధిలోని గాజులరామారం డివిజన్ లోని రొడా మేస్త్రి నగర్ లో రూ.31 లక్షల వ్యయంతో చేపట్టనున్న అంతర్గత సీసీ రోడ్ల నిర్మాణ పనులకు, అలాగే సుభాష్ చంద్రబోస్ నగర్--ఏలో సుమారు రూ.62 లక్షల వ్యయంతో మంజూరైన అంతర్గత సీసీ రోడ్డు నిర్మాణ పనులకు స్థానిక మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలం గౌడ్ శంకుస్థాపన చేసి పనులను ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ఇంత పెద్ద మొత్తంలో నిధులు మంజూరు చేసి అభివృద్ధి పనులకు సహకరించిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి , జిల్లా ఇన్‌చార్జ్ మంత్రి శ్రీధర్ బాబు కృతజ్ఞతలు తెలిపారు.గత పదేళ్ల బిఆర్ఎస్ పాలనలో కుత్బుల్లాపూర్ నియోజకవర్గం అభివృద్ధిలో వెనుకబడిందని, ముఖ్యంగా వర్షాకాలంలో కాలనీల్లో వర్షపు నీరు నిల్వ ఉండటంతో ప్రజలు అనేక ఇబ్బందులు ఎదుర్కొన్నారని విమర్శించారు. ఈ సీసీ రోడ్ల నిర్మాణంతో ఆయా ప్రాంతాల ప్రజలకు మెరుగైన రవాణా సౌకర్యం కలుగుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ రోడ్ల నిర్మాణానికి నిధులు మంజూరు చేయించడంలో కృషి చేసిన మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలం గౌడ్‌కు స్థానికులు కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో మేడ్చల్ మల్కాజిగిరి డిసిసి ఉపాధ్యక్షులు కూన శ్రీనివాస్ గౌడ్, జాకీర్ బలరాం, మరియు స్థానిక కాంగ్రెస్ నాయకులు బుచ్చిరెడ్డి, మహిళా నాయకురాలు పద్మ, కాంగ్రెస్ పార్టీ డివిజన్ అధ్యక్షుడు గుమస్తా మధుసూదన్,



రషీద్ బేగ్, సలీం, దుర్గేష్, నరేందర్, నాగేందర్, నబి, కొండయ్య, ఆనంద్, రాజు, కిషన్, నీలి శ్రీను, ఆబేద్, ఉస్మాన్, రజాక్ తదితరులు పాల్గొన్నారు

# హైడ్రా పై రాజకీయాలు తగదు

**సిపిఐ జిల్లా కార్యదర్శి ఉమామహేష్.**

**కుత్బుల్లాపూర్ జులై 29(ప్రజా జ్యోతి )** హైడ్రాధికారి రంగనాథ్ కమిషనర్ పదవి నుండి తొలగించాలని రాష్ట్ర హైకోర్టు ఇచ్చిన తీర్పును నాణెం కు ఒకవైపు చూసి దాన్నే ఎత్తిచూపడం వల్ల గత ప్రభుత్వంలో జరిగిన కబ్జాలు ఎటుపోవని కాబట్టి హైకోర్ట్ తీర్పును రాజకీయం చేయవద్దని సిపిఐ జిల్లా కార్యదర్శి ఉమా మహేష్ పత్రిక ప్రకటనను విడుదల చెయ్యడం జరిగింది.

ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ చెరువులు కుంటలు ప్రభుత్వ భూములు రక్షణ కొరకు ఏర్పడ్డ హైడ్రా కొద్ది రోజులలోనే అనేక మంచి మరియు ప్రజలకు నష్టం కలిగించే చర్యలు కూడా తీసుకున్నప్పటికీ వీటివల్ల ఎక్కువగా నష్టపోయింది కబ్జాదారులు మాత్రమేనని అన్నారు. గత బిఆర్ఎస్ ప్రభుత్వ హాయంలో ఏ నియోజకవర్గంలో చూసిన కుంటలు చెరువులు ప్రభుత్వ భూములను కబ్జాలు చేసి ఏదో మధ్యతరగతి ప్రజలను మోసం చేశారని ఆ విషయాన్ని హైడ్రా వచ్చాక అనేక కూల్చివేతల వల్ల కబ్జాదారులకు నష్టం వాటిల్లడం వల్లనే కోర్టులకు పోయి అబద్ధపు సమాచారాన్ని ఇచ్చి వారి కబ్జాలను కాపాడుకుంటున్నారని అంతేకానీ పేద ప్రజలు హైడ్రాకి వ్యతిరేకంగా కోర్టుకు పోయిన సందర్భాలు చాలా తక్కువ అని కాబట్టి హైడ్రా లేక హైడ్రాధికారి రంగనాథ్ చర్యలు కబ్జాదారులకు నష్టమని అన్నారు. సిపిఐ గా కూడా హైడ్రా పై భిన్నభిప్రాయాలు ఉన్నప్పటికీ చెరువులు కుంటలు అభివృద్ధి విషయంలో హైడ్రాకు మద్దతిస్తూనే, పరికి చెరువు లో జరిగిన అక్రమ నిర్మాణాలపై చర్యలు తీసుకోవడంలో హైడ్రా రంగనాథ్ విఫలమయ్యారని ఇటువంటి విషయంలో హైడ్రాను తప్పుపట్టుతున్నామని అన్నారు. రేవంత్ రెడ్డి ప్రభుత్వం ప్రభుత్వ భూముల పరిరక్షణ విషయంలో పక్షపాత,సొంత రాజకీయ నాయకుల అభిప్రాయాలను పరిగనణలోకి తీసుకోని హైడ్రా ను సొంత సంస్థ లాగా ఉపయోగించుకోవడం వల్లే నేడు హైకోర్టు ఇచ్చిన తీర్పుకు కారణమని కావున రేవంత్ రెడ్డి నిష్పాక్షపాతంగా వ్యవహరించి గత టిఆర్ఎస్ ప్రభుత్వంలో అన్యాక్రాంతమైన భూములను కాపాడాలని డిమాండ్ చేశారు.



# మదనపల్లి కొత్త తండ గ్రామ సభలో రసభస

**గ్రామ సర్పంచ్ అవినీతికి పాల్పడ్డాడని ఆరోపణలు**

**సర్పంచ్, మాజీ సర్పంచ్ మధ్య వాగ్వివాదం**

**గ్రామసభను వాయిదా వేయాలంటూ ఆందోళన**

**దాతలు వాటర్ ఫిల్టర్ ఇప్పిస్తే తనదే అంటూ సర్పంచ్ భర్త ఎదురుదడి**

**మాజీ సర్పంచ్ కొర్ర దేవా నాయక్**

**తనపై ఓర్వలేకనే మాజీ సర్పంచ్ అసత్య ఆరోపణలు**

**మదనపల్లి కొత్త తాండ సర్పంచ్ బుజ్జి గోపాల్ నాయక్**



**రాజేంద్రనగర్, జూలై 29 (ప్రజా జ్యోతి)** దాతలు వాటర్ ఫిల్టర్ ఇప్పిస్తే తనదే అంటూ సర్పంచ్ భర్త ఎదురుదడి చేస్తున్నారని మదనపల్లి కొత్త తాండ మాజీ సర్పంచ్ కొర్ర దేవానాయక్ అన్నారు. రంగారెడ్డి జిల్లా శంషాబాద్ మండలం మదనపల్లి కొత్త తండాలో సర్పంచ్ బుజ్జి గోపాల్ నాయక్ అధ్యక్షతన జరిగిన నిర్వహించిన గ్రామసభ రసభసగా మారింది, ఆరోపణలు ప్రత్యేకణులతో తీవ్ర వాగ్వివాదానికి దారితీసి ఉధృత పరిస్థితి నెలకొంది. మాజీ సర్పంచ్ కొర్ర దేవా నాయక్ మాట్లాడుతూ సర్పంచ్ ఎన్నికల సమయంలో తన సొంత ఖర్చుతో వాటర్ ఫిల్టర్ నిర్మాణం చేస్తానని హామీ ఇచ్చి గెలుపొందిన సర్పంచ్ బుజ్జి గోపాల్ నాయక్ ఎప్పుడు ఎవరో దాతలు వాటర్ ఫిల్టర్ ఇప్పిస్తే అది తనదేనంటూ తన సొంత ఇంటి వద్ద నిర్మించుకోవడం ఎంతవరకు సమంజసం అని గ్రామసభలో నిలదీశారు. సర్పంచిగా గెలిచినప్పటి నుంచి గ్రామంలో పూర్తిగా అవినీతికి పాల్పడుతున్నారని ఆరోపించారు. గ్రామాన్ని అభివృద్ధి చేయకుండా తన సొంత ప్రయోజనాల కొరకు పదవిని అడ్డం పెట్టుకొని అక్రమంలో గురి చేస్తున్నారన్నారు. గ్రామంలో ఇంటింటికి డస్ట్ బిన్లు పంచిన వాటిని కూడా దాతలు ఇప్పించారని దానిని కూడా తాను సొంతంగా ఇప్పించానని చెప్పుకొని బిల్లులు లేపుకోవడం ఏమిటి అన్నారు. గ్రామంలో ఎవరు ఇల్లు నిర్మించిన డోర్ నెంబర్ ఇవ్వాలంటే సెక్రటరీ, సర్పంచ్ కుమ్మక్క లక్షల డిమాండ్ చేస్తున్నారన్నారు. ఏ ప్రశ్నకు సమాధానం చెప్పాలన్న సర్పంచ్ చెప్పకుండా తన భర్త గోపాల్ నాయక్ లేచి సమాధానం చెప్పడం ఏమిటన్నారు. అవినీతికి పాల్పడుతున్నట్లు తన దగ్గర అన్ని ఆధారాలు ఉన్నాయని త్వరలో అన్ని ఆధారాలు తీసుకొని గ్రామ సభలో నిరూపిస్తానన్నారు.

మదనపల్లి కొత్త తాండ సర్పంచ్ బుజ్జి గోపాల్ నాయక్ మాట్లాడుతూ తాము సర్పంచ్గా గెలుపొందినప్పటినుండి గ్రామాన్ని అభివృద్ధి చేయాలనే ఉద్దేశంతోనే ముందుకు వెళు _న్నామన్నారు. దాతల సహాయంతో ఇచ్చిన వాటర్ ఫిల్టర్ ను సైతం గ్రామ ప్రజల కొరకు వినియోగిస్తున్నామని అన్నారు. ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ సాకారంతో నిధులు తీసుకొచ్చి అభివృద్ధి చేయడం జరుగుతుందన్నారు. తనపై కావాలనే మాజీ సర్పంచ్ అసత్య ఆరోపణలు చేస్తున్నారన్నారు. తాము అవినీతికి పాల్పడుతున్నట్లు ఆధారాలు ఉంటే తీసుకురావాలన్నారు. అసత్య ఆరోపణలు చేస్తే సహించేది లేదన్నారు. ఇంటి నెంబర్లకు ఎవరి వద్ద డబ్బులు తీసుకోలేదన్నారు. ఇంటి నెంబర్ కావాలంటే ఆన్లైన్లో దరఖాస్తు పెట్టుకుంటే సెక్రెటరీ ద్వారా ఇంటి నెంబర్ వస్తుందన్నారు. మాజీ సర్పంచ్ ఐదేళ్లు పదవిలో ఉండి గ్రామాన్ని ఏం చేశారో గ్రామ ప్రజలందరికీ తెలుసు అన్నారు. ఎవరు ఎన్ని ఆరోపణలు చేసినా ప్రజలందరూ గమనిస్తున్నారని మేము గ్రామ అభివృద్ధి కొరకే కట్టుబడి ఉన్నామన్నారు.

# శంషాబాద్ సీఐ సురేందర్ రెడ్డిని సన్మానించిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు బొద్దం శ్రీశైలం యాదవ్

**రాజేంద్రనగర్, జూలై 29 (ప్రజా జ్యోతి)** ఫ్యూచర్ సిటీ కమిషనరేట్ పరిధిలోని శంషాబాద్ పోలీస్ స్టేషన్ నూతన సీఐ సురేందర్ రెడ్డిగా బాధ్యతలు స్వీకరించిన అనంతరం బుధవారం పోలీస్ స్టేషన్లో సిఐ సురేందర్ రెడ్డిని మర్యాదపూర్వకంగా పెద్ద షాపూర్ గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు బొద్దం శ్రీశైలం యాదవ్, పెద్ద షాపూర్ గ్రామపంచాయతీ వార్డు సభ్యులతో కలిసి సిఐని శాలువాలతో ఘనంగా సన్మానించి శుభాకాంక్షలు తెలియజేశారు.

ఈ సందర్భంగా మాట్లాడుతూ శంషాబాద్ పోలీస్ స్టేషన్ పరిధిలో శాంతి భద్రతల పరిరక్షణ



కొరకు తమ సహాయ సహకారాలు ఎల్లప్పుడూ ఉంటాయన్నారు.

ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు కేశంపేట చంద్రకాంత్ యాదవ్, మాజీ వార్డు సభ్యులు రాపాకుల వంశీ, సీనియర్ నాయకులు రాపాకుల ఆంజనేయులు, జిల్లా నరేష్, బొద్దం వినోద్ యాదవ్, ఆవుల శ్యామ్, షేర్ బాయ్ కుమార్, మురళి, ఎర్ర నిఖిల్, రాజు, చాపల రాములు, కుక్కల వెంకటేష్, ఆవుల నారాయణ, బొద్ద మహేందర్ యాదవ్, కేశంపేట శేఖర్ యాదవ్, బైరాగిని వీరేశం, ఆవుల శ్రీధర్ తదితరులు పాల్గొన్నారు.

# ఓటరు జాబితా సవరణకు అంతా సహకరించాలి

**కాంగ్రెస్ బూత్ లెవెల్ ఏజెంట్ చింత సాయి తేజశ్వర్**



**కొత్తూర్ జులై 29 (ప్రజాజ్యోతి)** ఓటరు జాబితాల ప్రత్యేక సమగ్ర సవరణకు అంతా సహకరించాలని కాంగ్రెస్ బూత్ లెవెల్ ఏజెంట్ చింత సాయి తేజశ్వర్ చెప్పారు.ఓటరు జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ (సర్)లో భాగంగా బుధవారం కొత్తూరు పాత మున్సిపల్ కార్యాలయంలో కాంగ్రెస్ బూత్ లెవెల్ ఏజెంట్ చింత సాయి తేజశ్వర్ ఇంటింటా తిరిగి ఎన్యూమరేషన్ ఫారాలను పంపిణీ చేశారు.ఓటర్లు ఫారాలను ఎలా నింపాలో తెలియజేస్తూ పలు సూచనలు చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..అనర్హులు ఎవరు ఓటరు జాబితాలో నమోదు కాకుండా అర్హులంతా నమోదయ్యేలా అర్హులు ఎవరు తమ ఓటు హక్కును కోల్పోకుండా ఉండేలా సర్ ప్రక్రియ దోదపడుతుందన్నారు. ఫారాలను సేకరించడానికి బిఎల్వోలు ఇళ్లను సందర్శిస్తారని చెప్పారు.రెండు పారాలలో బిఎల్వో లు ఒక ఫారాన్ని ఓటర్ల వద్దే ఉంచి మరోపారాన్ని సేకరిస్తారని ఆయన చెప్పారు.ఈ బిఎల్వోలు కడెం పల్లి సుమిత్ర, వడ్ల అనిత,అరుంధ,ప్రవీణ్ కుమార్,తదితరులు పాల్గొన్నారు.

# శంకర్ పల్లి మండలం గోపులారం, మోకిలా గ్రామాలలో జరుగుతున్న ఎస్ఐఆర్ ప్రక్రియను పరిశీలించిన....

**మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బొల్లారం వెంకట్ రెడ్డి..**



**శంకర్ పల్లి: జూలై 29( ప్రజా జ్యోతి)** శంకర్ పల్లి మండలంలోని గోపులారం, మోకిలా గ్రామాలలో జరుగుతున్న సర్ ప్రక్రియ ను మండల కాంగ్రెస్ అధ్యక్షుడు బొల్లారం వెంకట్ రెడ్డి బుధవారం పరిశీలించారు. కాంగ్రెస్ పార్టీ బీఎల్ఏలు, ప్రజాప్రతినిధులు, మాజీ ప్రజాప్రతినిధులు, నాయకులతో ఎస్ఐఆర్ ప్రక్రియపై సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ప్రతి బూత్‌లో ఎస్ఐఆర్ ప్రక్రియను 100 శాతం పూర్తి చేసేలా బీఎల్ఏలు, పార్టీ నాయకులు సమన్వయంతో పనిచేయాలని పిలుపునిచ్చారు. ఓటరు నమోదు, సవరణ ప్రక్రియలో ఎలాంటి లోపాలు లేకుండా ప్రతి అర్హుడి వివరాలు నమోదు అయ్యేలా ప్రత్యేక దృష్టి సారించాలని సూచించారు. ఈ సమావేశంలో మోకిలా సర్పంచ్ శేఖర్, గోపులారం సర్పంచ్ రవీందర్ రెడ్డి, శంకర్‌పల్లి మున్సిపల్ చైర్మన్ సాత ప్రవీణ్ కుమార్, డీసీసీ ఉపాధ్యక్షుడు చేకూర్తి గోపాల్, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# గురుపూర్ణిమ వేడుకల్లో పాల్గొన్న బానుక నర్మద మల్లికార్జున్ దంపతులు

**సాయిబాబా ఆలయంలో ప్రత్యేక పూజలు**

**తీర్థప్రసాదాలు, శాలువాతో సత్కారం**



**బోయిన్‌పల్లి, జూలై 29 (ప్రజా జ్యోతి):** కంటోన్మెంట్ న్యూ బోయిన్‌పల్లి జయనగర్‌లోని సాయిబాబా ఆలయంలో గురుపూర్ణిమ సందర్భంగా బుధవారం నిర్వహించిన ప్రత్యేక పూజా కార్యక్రమంలో కంటోన్మెంట్ బోర్డు నామినేటెడ్ సభ్యురాలు బానుక నర్మద మల్లికార్జున్ దంపతులు భక్తిశ్రద్ధలతో పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఆలయ అర్చకులు వారికి ప్రత్యేక ఆశీర్వాదాలు అందజేసి, తీర్థప్రసాదాలు ఇచ్చి శాలువాతో ఘనంగా సత్కరించారు.అనంతరం బానుక నర్మద మల్లికార్జున్ మాట్లాడుతూ, "మనకు జ్ఞానాన్ని అందించిన గురువులను, ఉపాధ్యాయులను, తల్లిదండ్రులను స్మరించి గౌరవించే పవిత్రమైన రోజు గురుపూర్ణిమ. గురువుల ఆశీస్సులతో సమాజం సన్మార్గంలో నడుస్తుంది" అని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు పూర్ణచందర్, డాక్టర్ భాస్కర్ బాబా, బీజేపీ నాయకులు, భక్తులు, స్థానిక ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# గురు పౌర్ణమి వేడుకల్లో ఎమ్మెల్యే శ్రీగణేష్

**మారేడ్‌పల్లి శ్రీ సుబ్రహ్మణ్య స్వామి ఆలయంలో సాయిబాబా దర్శనం ప్రత్యేక పూజలు**




**బోయిన్ పల్లి, జూలై 29 (ప్రజా జ్యోతి):** గురు పౌర్ణమి పర్వదినాన్ని పురస్కరించుకుని సికింద్రాబాద్ కంటోన్మెంట్ ఎమ్మెల్యే శ్రీగణేష్ బుధవారం మారేడ్‌పల్లిలోని ప్రసిద్ధ శ్రీ సుబ్రహ్మణ్య స్వామి ఆలయ ప్రాంగణంలో వెలసిన శ్రీ షిర్డీ సాయిబాబా ఆలయాన్ని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఆలయానికి చేరుకున్న ఎమ్మెల్యేకు ఆలయ కమిటీ చైర్మన్ నాగేంద్ర యాదవ్తో పాటు కమిటీ సభ్యులు ఘన స్వాగతం పలికారు.అనంతరం స్వామివారికి, శ్రీ షిర్డీ సాయిబాబాకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ అర్చకులు ఎమ్మెల్యేకు వేదాశీర్వచనం అందించి, తీర్థప్రసాదాలు అందజేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే శ్రీగణేష్ మాట్లాడుతూ, గురు పౌర్ణమి అత్యంత పవిత్రమైన పర్వదినమని, గురువుల ఆశీస్సులు ప్రతి వ్యక్తి జీవితానికి, సమాజ అభ్యున్నతికి ఎంతో అవసరమని అన్నారు.సికింద్రాబాద్ నియోజకవర్గ ప్రజలందరూ ఆయురారోగ్యాలు, అష్టైశ్వర్యాలతో సుఖసంతోషాలతో ఉండాలని, నియోజకవర్గం అన్ని రంగాల్లో మరింత అభివృద్ధి చెందాలని శ్రీ షిర్డీ సాయిబాబాను ప్రార్థించినట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ ప్రతినిధులు, సభ్యులు, స్థానిక కాంగ్రెస్ నాయకులు, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# రామ్కీ గో బ్యాక్ కార్యక్రమంలో ఎమ్మెల్సీ ప్రొఫెసర్ కోదండరాం

**చెత్త సేకరణ కార్మికుల హక్కులను కాపాడాలి**
**గుత్తేదారుల పెత్తనం సహించం**
**ప్రైమరీ కలెక్షన్ కార్మికులకే కొనసాగించాలని డిమాండ్**



**కుత్బుల్లాపూర్, జూలై 29: (ప్రజా జ్యోతి)** ఐడిపిఎల్‌లోని ఎల్ఎస్ ఫంక్షన్ హాల్‌లో కుత్బుల్లాపూర్ జోన్ స్వచ్ఛ ఆటో టిప్పర్ యూనియన్ ఆధ్వర్యంలో నిర్వహించిన "రామ్కీ గో బ్యాక్" కార్యక్రమానికి ఎమ్మెల్సీ, ప్రముఖ సామాజిక ఉద్యమకారుడు ప్రొఫెసర్ కోదండరాం ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా చెత్త సేకరణ కార్మికుల సమస్యలు, వారి ఉపాధి భద్రత, గుత్తేదారుల జోక్యంపై ఆయన ఆందోళన వ్యక్తం చేశారు.కార్యక్రమంలో మాట్లాడుతూ ప్రొఫెసర్ కోదండరాం చెత్త సేకరణ చేసే కార్మికుల పనిని ఎట్టి పరిస్థితుల్లోనూ డిస్టర్బ్ చేయరాదని స్పష్టం చేశారు. పని చేసేది కార్మికులే అయినప్పుడు, వారి శ్రమ ఫలితాలు కూడా వారికే దక్కాలని పేర్కొన్నారు. కార్మికులపై ఎవరూ పెత్తనం చెలాయించకూడదని, వారి జీవనోపాధి దెబ్బతినకుండా ప్రభుత్వం అండగా నిలవాల్సిన బాధ్యత ఉందన్నారు.గుత్తేదారుల పెత్తనాన్ని సహించేది లేదని హెచ్చరించిన ఆయన, సియంసీ పరిధిలోని ప్రైమరీ చెత్త సేకరణ వ్యవస్థను కార్మికులకే అప్పగించాలని డిమాండ్ చేశారు. చెత్త సేకరణ రంగంలో పనిచేస్తున్న వేలాది మంది కార్మికుల కుటుంబాల జీవనాధారం దెబ్బతినకుండా ప్రభుత్వం తగిన చర్యలు తీసుకోవాలని కోరారు.ఈ సందర్భంగా స్వచ్ఛ ఆటో టిప్పర్ యూనియన్ రాష్ట్ర అధ్యక్షుడు కలమడుగు రాజేందర్ మాట్లాడుతూ, కార్మికుల పొట్టకొట్టే ఏ ప్రయత్నాన్నైనా తీవ్రంగా వ్యతిరేకిస్తామని తెలిపారు. కార్మికుల హక్కులను హరించే చర్యలను అడ్డుకుంటామని, వారి ఉపాధికి భంగం కలిగించే వారిని సహించబోమని హెచ్చరించారు. కార్మికుల జోలికి వస్తే ఉద్యమాలను మరింత ఉధృతం చేస్తామని స్పష్టం చేశారు.కార్యక్రమంలో ఆకుల శ్రీనివాస్, స్టీఫెన్, లక్ష్మారెడ్డి, కృష్ణ,వెంకన్న, నరసింహ, రంగన్న, మల్లేష్, అంజి, జగదీష్, ఉత్తరయ్య, ప్రశాంత్, దస్తగిరి, రవి, రామకృష్ణ, అల్వాల్ శ్రీను, కుత్బుల్లాపూర్ జోన్‌కు చెందిన స్వచ్ఛ ఆటో టిప్పర్ కార్మికులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. కార్మికుల ఐక్యతను చాటుతూ నిర్వహించిన ఈ కార్యక్రమం విజయవంతమైందని యూనియన్ నాయకులు తెలిపారు. చెత్త సేకరణ కార్మికుల హక్కుల పరిరక్షణ కోసం భవిష్యత్తులో కూడా పోరాటాలు కొనసాగిస్తామని వారు వెల్లడించారు.

# జల సంరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత

**శంషాబాద్ ఎంపీఓ రమేష్ గౌడ్**
**పెద్ద షాపూర్ గ్రామంలో ఘనంగా జలసిరి గ్రామసభ**
**గ్రామ అభివృద్ధి, జల సంరక్షణపై ప్రజలకు అవగాహన కల్పించిన సర్పంచ్ సునీత సత్యనారాయణ గౌడ్, ఎంపిఓ రమేష్ గౌడ్**



**రాజేంద్రనగర్, జూలై 29 (ప్రజా జ్యోతి)** జల సంరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత అని శంషాబాద్ ఎంపీఓ రమేష్ గౌడ్ అన్నారు. రంగారెడ్డి జిల్లా శంషాబాద్ మండలం పెద్ద షాపూర్ గ్రామంలో గ్రామ సర్పంచ్ దేవులపల్లి సునీత సత్యనారాయణ గౌడ్ అధ్యక్షతన బుధవారం జలసిరి కార్యక్రమంలో భాగంగా నిర్వహించిన గ్రామసభకు శంషాబాద్ ఎంపీ ఓ రమేష్ గౌడ్ ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. గ్రామ అభివృద్ధి, జల సంరక్షణ, భూగర్భ జలాల పెంపుపై, గ్రామంలో చేపట్టనున్న ఇంటింటికీ ఇంకుడు గుంతలు, కమ్యూనిటీ సోక్ పిట్స్, ప్రతి రైతుకు పంట కుంటలు, ప్రతి గ్రామానికి ఊట కుంటలు, బోర్‌వెల్ రీఛార్జ్ వ్యవస్థ వంటి జల సంరక్షణ కార్యక్రమాలపై గ్రామస్తులకు విస్తృతంగా సర్పంచ్ సునీత సత్యనారాయణ గౌడ్, ఎంపీఓ రమేష్ గౌడ్ అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ గ్రామ పంచాయతీలోని ప్రతి ఇంట్లో ఇంకుడు గుంత నిర్మించుకునే బాధ్యతను ప్రజలు తీసుకోవాలని పిలుపునిచ్చారు. ఇంకుడు గుంతల నిర్మాణానికి ప్రభుత్వం నుంచి తగిన ప్రోత్సాహం, పరిహారం అందే అవకాశం ఉందని తెలిపారు. అదేవిధంగా బోర్‌వెల్‌ల సమీపంలో వర్షపు నీటిని నిల్వ చేసి భూగర్భ జలాలను పెంచే విధానాలను ప్రజలు పాటించాలని సూచించారు. ప్రతి పొలంలో ఫాంపాండ్, ప్రతి ఇంటి వద్ద సోక్ పిట్, బోర్‌వెల్ రీఛార్జ్ వ్యవస్థలను ఏర్పాటు చేయడం ద్వారా నీటి వనరులను కాపాడుకోవచ్చని తెలిపారు. తక్కువ నీటితో అధిక దిగుబడి వచ్చే పంటలపై దృష్టి రైతులు తక్కువ నీటి వినియోగంతో అధిక దిగుబడి, ఆదాయం వచ్చే పంటలను సాగు చేయడంపై దృష్టి సారించాలని సూచించారు. వర్షపు నీటిని సంరక్షించి భూమిలోకి ఇంకించే చర్యలను ప్రతి ఒక్కరూ బాధ్యతగా చేపట్టాలని పిలుపునిచ్చారు.

ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి నజీర్, బిల్ కలెక్టర్ చక్రధర్, ఉప సర్పంచ్ నందు ముదిరాజ్, వార్డు సభ్యులు కృష్ణవేణి కిషోర్ గౌడ్, శ్రీనివాసు ముదిరాజ్, నిర్మల హనుమంతు యాదవ్, చంద్రకాంత్ యాదవ్, పరమేశ్వరి పవన్,పూర్ణం కుమార్, ఆనంద్, సుమలత మల్లేష్, నవీన్ ముదిరాజ్, శాంత యాదయ్య, బాలకృష్ణ గౌడ్, నాయకులు దేవులపల్లి సత్యనారాయణ గౌడ్, జగదీష్, విశాల్, యాదయ్య, ఉదయ్, శ్రీధర్ బాబు, కపిల్, అశోక్, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రజా వైద్యాన్ని బలోపేతం చేసి కార్పొరేట్ వైద్య దోపిడిని అరికట్టాలి

**జిల్లా సదస్సును జయప్రదం చేయాలని కీలుకాని లక్ష్మణ్ పిలుపు**



కత్బుల్లాపూర్ జులై 29(ప్రజాజ్యోతి )ందప్రజా వైద్యాన్ని బలోపేతం చేయండి కార్పొరేట్ వైద్య దోపిడిని అరికట్టాలని జిల్లా సదస్సును జయప్రదం చేయండి కీలుకాని లక్ష్మణ్ ప్రజా వైద్యాన్ని బలోపేతం చేయాలని కార్పొరేట్ వైద్య దోపిడీని అరికట్టాలని ఆగస్టు 2వ తారీఖు జరిగే జిల్లా సదస్సును జయప్రదం చేయాలని ఈరోజు ఉదయం షాపూర్ నగర్ ప్రైమరీ హెల్త్ సెంటర్ దగ్గర కరపత్రం విడుదల చేసి ఈ సందర్భంగా సిపిఎం కుత్బుల్లాపూర్ మండల కార్యదర్శి కీలు కానీ లక్ష్మణ్ మాట్లాడుతూ ప్రతి పౌరుడికి నాణ్యమైన ఆరోగ్య సేవలు అందించడం ప్రభుత్వాల ప్రాథమిక బాధ్యత కానీ నేడు ప్రభుత్వం వైద్య రంగాన్ని నిర్లక్ష్యం చేస్తూ ప్రైవేట్ కార్పొరేట్ వైద్య రంగాన్ని ప్రోత్సహించే విధానాలు అమలవుతున్నాయని ఫలితంగా జ్వరం. జలుబు చేసిన వేల రూపాయలు. శస్త్ర చికిత్స చేయించుకోవాలన్నా లక్షల రూపాయలు ఖర్చవుతున్నాయని వైద్య ఖర్చులు భరించలేక లక్షలాది కుటుంబాలు అప్పుల పాలవుతున్నాయని కొందరు చికిత్స చేయించుకోలేక ప్రాణాలు కోల్పోతున్నారనీ. ఇటీవల కుత్బుల్లాపూర్ ప్రాంతంలో ఉన్న ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలను సిపిఎం బృందం సందర్శించి అక్కడికి వచ్చినటువంటి రోగులతో మాట్లాడిన సందర్భంలో సౌకర్యాలు అరకొరగా ఉన్నా యని,జనాభా కు తగ్గట్టు వైద్యులు లేరని మందుల సరఫరా అరకొరగా ఉన్నదని.కనీసం ప్రైమరీ హెల్త్ సెంటర్లలో పరికరాలకు కూడా రక్షణ లేకుండా పోయిందని ప్రభుత్వ దవాఖానాల స్థలాలు వాహనాల పార్కింగ్ చెత్త డంపింగ్ కేంద్రాలు గా మారుతున్నాయని పాలకులు ప్రభుత్వ వైద్యాన్ని పూర్తి గా నిర్వీర్యం చేసి ప్రైవేట్ కార్పొరేట్ లకు అప్పగించాలని చూస్తుందని అలాంటి కుట్రలను తిప్పి కొట్టి ప్రభుత్వ వైద్యాన్ని కాపాడు కావాలని అన్నారు ఈ కార్యక్రమంలో అంజయ్య. శీను సంతోష్. దుర్గనాయక్. కలీల్. షఫీ. కనకయ్య తదితరులు పాల్గొన్నారు ఇట్లు కీలుకాని లక్ష్మణ్

# టిమ్స్ ఆసుపత్రి పనులు వెంటనే పూర్తి చేయాలి

**అల్వాల్ టిమ్స్‌ను పరిశీలించిన బీఆర్ఎస్ నేత గజ్జెల నాగేష్**
**కాంగ్రెస్ ప్రభుత్వంపై విమర్శలు**



**బోయిన్ పల్లి, జూలై 29 (ప్రజా జ్యోతి):** బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కే.టి. రామారావు ఆదేశాల మేరకు తెలంగాణ స్టేట్ బేవరేజెస్ కార్పొరేషన్ మాజీ చైర్మన్, కంటోన్మెంట్ నియోజకవర్గ మాజీ ఎమ్మెల్యే అభ్యర్థి గజ్జెల నాగేష్ అల్వాల్‌లో నిర్మాణంలో ఉన్న టిమ్స్ ఆసుపత్రిని బుధవారం పరిశీలించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు దూరదృష్టితో ప్రారంభించిన ఈ ప్రతిష్టాత్మక ఆరోగ్య ప్రాజెక్టు బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో సుమారు 90 శాతం నిర్మాణ పనులు పూర్తయ్యాయని పేర్కొన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి రెండున్నరేళ్లు గడిచినా మిగిలిన పనులను పూర్తి చేయడంలో పూర్తిగా విఫలమైందని ఆరోపించారు.పనులు నత్తనడకన సాగుతుండటంతో సికింద్రాబాద్ కంటోన్మెంట్, మల్కాజిగిరి నియోజకవర్గాలతో పాటు పరిసర ప్రాంతాల ప్రజలు అత్యాధునిక వైద్య సేవలకు దూరమవుతున్నారని ఆందోళన వ్యక్తం చేశారు.దాదాపు పూర్తయిన ప్రాజెక్టును కూడా ప్రజలకు అందుబాటులోకి తీసుకురాలేకపోవడం కాంగ్రెస్ ప్రభుత్వ అసమర్థతకు నిదర్శనమని విమర్శించారు.ద"బీఆర్ఎస్ నిర్మిస్తుంది... కాంగ్రెస్ ఆలస్యం చేస్తుంది" అంటూ కేసీఆర్ దూరదృష్టి, కేటీఆర్ సమర్థ నాయకత్వంలో తెలంగాణ అభివృద్ధిలో దేశానికి ఆదర్శంగా నిలిచిందని అన్నారు. అభివృద్ధి చేసే ప్రభుత్వం ఏదో, అభివృద్ధిని ఆలస్యం చేసే ప్రభుత్వం ఏదో ప్రజలు గమనిస్తున్నారని పేర్కొన్నారు.ఈ పరిశీలన కార్యక్రమంలో మాజీ చైర్మన్ మన్నె కృష్ణాంక్, మాజీ బోర్డు సభ్యుడు లోకనాథ్, శ్యామ్, మాజీ బోయిన్‌పల్లి మార్కెట్ కమిటీ చైర్మన్ టి.ఎన్. శ్రీను, వార్డు-8 మాజీ అధ్యక్షుడు రవి, వార్డు-5 మాజీ అధ్యక్షుడు కిరణ్, రావుల సతీష్, దేవులపల్లి శ్రీను, యాసీన్, షెర్విన్, శత్రు, శేఖర్, సోమయ్య, కంకయ్య తదితర బీఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.

# చెస్‌లో రికార్డు సృష్టించిన చెస్ బాల మేధావి నైరా బైనగారి



**హైదరాబాద్:** కేవలం 7 సంవత్సరాల వయస్సులోనే, కుమారి నైరా, 45 నిమిషాల్లో 127 లేదా అంతకంటే ఎక్కువ "స్మదర్డ్ మేట్" చెస్ పజిల్స్‌ను ఏకకాలంలో పరిష్కరించి చరిత్ర సృష్టించే లక్ష్యంతో బరిలోకి దిగింది. ఇందుకోసం 160 చెస్ బోర్డులు ఏర్పాటు చేసారు. అయితే, ఆ లక్ష్యాన్ని అధిగమిస్తూ కేవలం 29 నిమిషాల 38 సెకనులోనే 154 పజిల్స్‌ను విజయవంతంగా పూర్తి చేసి అసాధారణమైన ప్రమాణాన్ని నెలకొల్పింది. ఈ ప్రపంచ రికార్డు ప్రయత్నం నేడు జూబ్లీహిల్స్ లోని ఎంఎంసీసీసీ (ఎమ్మెల్యే ఎంపి కాలనీ కల్చరల్ సెంటర్), రోడ్ నెం. 10జ, ఎమ్మెల్యే ద ఎంపి కాలనీలో నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమాన్ని రాయ్ చెస్ అకాడమీ నిర్వహించింది. రాజశేఖర్ రెడ్డి స్థాపించిన రాయ్ చెస్ అకాడమీలో నైరా చెస్‌లో శిక్షణ పొందుతోంది. ఈ సందర్భంగా ముఖ్య అతిథిగా తెలంగాణ రాష్ట్ర అటవీ, పర్యావరణ మరియు దేవాదాయ శాఖల మంత్రి శ్రీమతి కొండా సురేఖ గారు హాజరయ్యారై చిన్నారి నైరాను, ఆమె తల్లితండ్రులను మరియు రాయ్ చెస్ అకాడమీ వ్యవస్థాపకులు రాజశేఖరరెడ్డి కి అభినందనలు తెలిపారు.

# ఈ గుర్తింపు నాకెంతో ముఖ్యమైనది



**హైదరాబాద్** ప్రపంచ ప్రఖ్యాతిగాంచిన మరియు సినిమాలు, టివి షోలు మరియు సెలెబ్రిటీల గురించిన సమాచారము కొరకు అధికారిక మూలం, ఐఎండిబి, బ్లాస్ట్ మరియు ఇదయం మురళిఅ లో నటించిన ప్రీతి ముకుందన్ కు ఐఎండిబి "బ్రేక్?అవుట్ స్టార్" స్టార్ మీటర్ అవార్డును అందించింది. 2024లో నటనా ప్రయాణాన్ని మొదలు పెట్టినప్పటి నుండి, ముకుందన్ తమిళం, తెలుగు మరియు మలయాళం సినిమాలలో నటిస్తూ బహుభాషా కెరీర్ ను ఏర్పరచుకుంది. ఈ అవార్డు ఐఎండిబి యాప్ పై ప్రచురించబడిన ప్రముఖ భారతీయ సెలెబ్రిటీల జాబితాలో మంచి ప్రతిభను కనబరచే వారిని గుర్తిస్తుంది. ప్రపంచవ్యాప్తంగా ప్రతినెల 250 మిలియన్లకు పైగా పేజ్ వ్యూస్ నమోదు చేసింది మరియు తమ కెరీర్ లో గొప్ప పురోగతిని సాధించబోయే తారల గురించి ఖచ్చితంగా అంచనావేయగలదిగా నిరూపితం అయింది. తన అభిప్రాయాన్ని పంచుకుంటూ ముకుందన్ "×వీణఎ "బ్రేక్?అవుట్" స్టార్ మీటర్ అవార్డును అందుకోవడం నాకెంతో ప్రత్యేకమైనది మరియు ఈ క్షణాన్ని నేను ఎప్పటికీ గుర్తుంచుకుంటాను. ఇది నేరుగా ప్రపంచవ్యాప్తంగా ఉన్న ప్రేక్షకుల ఆసక్తి మరియు సహకారము నుండి వస్తుంది కాబట్టి ఈ గుర్తింపు నాకెంతో ముఖ్యమైనది అన్నారు.


# బిజెపి ఓ బి సి మోర్చా మేడ్చల్ అర్బన్ జిల్లా కార్యదర్శిగా వర్కల రాజేందర్ గౌడ్



**ఉప్పల్,జూలై29,(ప్రజాజ్యోతి):** భారతీయ జనతా పార్టీ ఓ బి సి మోర్చా మేడ్చల్ మల్కాజిగిరి అర్బన్ జిల్లా కార్యదర్శిగా నియమించిన సందర్భంగా ఉప్పల్ బిజెపి సీనియర్ నాయకుల తో కలిసి బిజెపి ఉప్పల్ మాజీ ఎమ్మెల్యే ఎన్ వి ఎస్ ఎస్ ప్రభాకర్ కు మేడ్చల్ జిల్లా అధ్యక్షులు మల్లారెడ్డి కి ఓబీసీ మోర్చా జిల్లా అధ్యక్షులు శేఖర్ యాదవ్ కు ధన్యవాదములు తెలియజేయడం జరిగింది అలాగే ఈ బాధ్యత రావడానికి కృషి చేసిన బిజెపి సీనియర్ నాయకులు గొరిగే కృష్ణ కు , మహంకాళి లక్ష్మణ్ ముదిరాజ్ కు,రావుల బాలకృష్ణ గౌడ్ కు ఉప్పల్ మాజీ బిజెపి అధ్యక్షులు రెడ్డిగారి దేవేందర్ రెడ్డి లకు ధన్యవాదములు తెలపడం జరిగింది ఈ కార్యక్రమం లో బిజెపి నాయకులు ఎల్లగొని ప్రకాష్ గౌడ్, బోరంపేట మురళి కృష్ణ ముదిరాజ్, సింగారం కార్తీక్, శ్రీరాం జ్యోతి తదితరులు పాల్గొన్నారు,

# దూలపల్లిలో 60 గజాల రోడ్డు స్థలంపై దందా?

**ఇల్లు లేకున్నా పన్నులు.. దొంగ పట్టాల పేరుతో డబ్బుల వసూళ్ల ఆరోపణలు**




**కొంపల్లి, జూలై 29(ప్రజాజ్యోతి)** దూలపల్లి స్పీకర్ సెషన్ కాలనీలోని 60 గజాల ప్లాట్--1 రోడ్డు స్థలంపై వివాదం నెలకొంది. రోడ్డు స్థలంగా ఉన్న భూమికి కొందరు అధికార పార్టీ నాయకుల అండదండలతో రుసుములు, పన్నులు చెల్లిస్తున్నారనే ఆరోపణలు స్థానికంగా తీవ్ర చర్చనీయాంశంగా మారాయి. స్థానికుల ఆరోపణల ప్రకారం.. సదరు 60 గజాల స్థలంలో వాస్తవానికి ఎలాంటి ఇల్లు నిర్మాణం లేదని చెబుతున్నారు. అయినప్పటికీ ఆ స్థలానికి పన్నులు ఎలా చెల్లిస్తున్నారు? ఏ పత్రాల ఆధారంగా రుసుములు స్వీకరిస్తున్నారు? అనే అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. అంతేకాకుండా, దొంగ పట్టాలు సృష్టించి ప్రజలను మోసం చేస్తూ డబ్బులు వసూలు చేస్తున్నారనే ఆరోపణలు కూడా వినిపిస్తున్నాయి. రోడ్డు స్థలానికి సంబంధించిన రికార్డులు, పన్నుల వివరాలు, పట్టాల చెల్లుబాటు తదితర అంశాలపై అధికారులు సమగ్ర విచారణ చేపట్టాలని స్థానికులు కోరుతున్నారు. ఈ వ్యవహారంలో నిజానిజాలను అధికారులు నిగ్గు తేల్చాలని, నకిలీ పత్రాలు లేదా అక్రమ పట్టాలు ఉన్నట్లు నిర్ధారణ అయితే బాధ్యులపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని స్థానికులు డిమాండ్ చేస్తున్నారు. ప్రజలను మోసం చేసే ప్రయత్నాలకు అడ్డుకట్ట వేసి రోడ్డు స్థలాన్ని పరిరక్షించాలని కోరుతున్నారు.

# వ్యవసాయ వర్సిటీలో డిగ్రీ ప్రవేశాల దరఖాస్తు గడువు ఆగస్టు 13 వ తేదీ వరకూ పొడిగింపు

**అదనం గా మరో 360 బి.ఎస్సీ(అగ్రికల్చర్ ) సీట్లు**

**పిజెటిఎయు వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ అల్దాస్ జానయ్య**



**రాజేంద్రనగర్, జూలై 29 (ప్రజా జ్యోతి)** 2026–27 విద్యా సంవత్సరానికి ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణా వ్యవసాయ విశ్వవిద్యాలయం అందిస్తున్న బీ ఎస్సీ(ఆనర్స్) అగ్రికల్చర్ మరియు ఇతర కోర్సుల్లో ప్రవేశాల కోసం దరఖాస్తు చేసుకునే గడువుని ఆగష్టు 13వ తేదీ వరకూ పొడిగించినట్లు పిజెటిఎయు వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ అల్దాస్ జానయ్య తెలిపారు.

తెలంగాణా ఎప్ సెట్–2026 లో అర్హత సాధించిన విద్యార్థులు ఆన్ లైన్ లో దరఖాస్తు చేసుకోవాలని జానయ్య సూచించారు.ఈ ఏడాది మరో 360 బీ ఎస్సీ (ఆనర్స్) అగ్రికల్చర్ సీట్లు అందుబాటులోకి వచ్చాయని ఆయన వెల్లడించారు.గత ఏడాది కొత్త గా ప్రారంభించిన కొడంగల్,హుజూర్ నగర్,డిచ్ పల్లి కళాశాలల్లో ఈ ఏడాది నుంచి ఒక్కో కళాశాల లో అదనం గా 120 సీట్లు భర్తీ చేయనున్నట్లు అల్దాస్ జానయ్య వివరించారు.అభ్యర్థులు పూర్తి వివరాల కోసం విశ్వ విద్యాలయం వెబ్ సైట్ హ్ట్ట్ప్స్://జూయ్ఝబ.వ౯బ.అఅ/ ని సందర్శించ వలసింది గా ఆయన సూచించారు.ఆధునిక సాంకేతిక పరిజ్ఞానం– కొత్త కోర్సులు– అపార ఉద్యోగ అవకాశాలు

మారుతున్న సాంకేతిక పరిజ్ఞానాన్ని ఎప్పటికప్పుడు అంది పుచ్చుకుంటూ విశ్వ విద్యాలయం ముందుకు వెళ్తోందని అల్దాస్ జానయ్య తెలిపారు.తాను వైస్ ఛాన్సలర్ గా బాధ్యతలు చేపట్టిన నాటి నుంచి అమలు చేస్తున్న అనేక సంస్కరణల వల్ల విశ్వ విద్యాలయం 37 వ ర్యాంకు నుండి మెరుగు పడి 19 వ ర్యాంక్ లో నిలిచిందని జానయ్య తెలిపారు.ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్, డిజిటల్ అగ్రికల్చర్ తదితర అధునాతన పరిజ్ఞానాలలో కొత్త కోర్సులు ప్రవేశ పెడుతున్నామని ఆయన తెలిపారు .మారుతున్న అవసరాలకి అనుగుణం గా కోర్సుల సిలబస్ లో కూడా ఎప్పటికప్పుడు మార్పులు ,చేర్పులు తీసుకుని వస్తున్నామని వివరించారు. అధునాతన సాంకేతిక పరిజ్ఞానం అయిన కృత్రిమ మేధస్సు పై నూతన కోర్సులు కూడా ప్రవేశపెట్టి విద్యార్థులకు సాంకేతికతతో కూడిన విద్యాభోదన అందించడం వల్ల అగ్రి కోర్సులు పూర్తి చేసుకున్న వారికి ఉపాధి అవకాశాలు గణనీయం గా పెరుగుతున్నాయని ప్రొఫెసర్ అల్దాస్ జానయ్య వివరించారు.

# ప్రభుత్వ నిర్లక్ష్యంతోనే నకిలీ డీఏపీ ఎరువుల విక్రయాలు

**వెంటనే చర్యలు తీసుకోకపోతే బీఆర్ఎస్ ఆధ్వర్యంలో ఆందోళనలు: బీఆర్ఎస్ నాయకులు**



**పరిగి, జూలై 29 (ప్రజాజ్యోతి):** పరిగి పట్టణంలో నకిలీ డీఏపీ ఎరువుల విక్రయాలను అరికట్టాలని కోరుతూ బీఆర్ఎస్ నాయకులు బుధవారం పరిగి వ్యవసాయ అధికారికి, పరిగి సబ్ ఇన్‌స్పెక్టర్ కి వినతి పత్రం సమర్పించారు. ఈ సందర్భంగా బీఆర్ఎస్ నాయకులు మాట్లాడుతూ, ఖరీఫ్ సీజన్ ప్రారంభమైనప్పటికీ ప్రభుత్వం రైతులకు అవసరమైన డీఏపీ ఎరువులను సకాలంలో అందుబాటులో ఉంచడంలో పూర్తిగా విఫలమైందని ఆరోపించారు. ప్రభుత్వ వైఫల్యం కారణంగానే ఎరువుల కొరత ఏర్పడి, దానిని ఆసరాగా చేసుకుని కొందరు దళారులు నకిలీ డీఏపీ ఎరువులను రైతులకు విక్రయిస్తున్నారు రైతులు కష్టపడి సంపాదించిన డబ్బుతో కొనుగోలు చేస్తున్న ఎరువులు నకిలీవని తెలిసి తీవ్ర ఆందోళనకు గురవుతున్నారని, దీనివల్ల పంటల దిగుబడి దెబ్బతిని రైతులు ఆర్థికంగా నష్టపోతున్నారని అన్నారు. నకిలీ ఎరువుల తయారీ, నిల్వ, విక్రయాల్లో పాల్గొంటున్న వారిని వెంటనే గుర్తించి కఠిన చట్టపరమైన చర్యలు తీసుకోవాలని వారు డిమాండ్ చేశారు.

అంతేకాకుండా రైతులు ఇంతటి ఇబ్బందులు ఎదుర్కొంటున్నప్పటికీ స్థానిక ఎమ్మెల్యే ఈ సమస్యపై స్పందించకపోవడం దురదృష్టకరమని, ప్రజాప్రతినిధిగా రైతుల పక్షాన నిలబడి ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకురావాల్సిన బాధ్యతను విస్మరించారని విమర్శించారు. వ్యవసాయ శాఖ, పోలీసు శాఖలు సంయుక్తంగా ప్రత్యేక తనిఖీలు నిర్వహించి నకిలీ డీఏపీ ఎరువుల విక్రయాలను వెంటనే అరికట్టాలని, రైతులకు నాణ్యమైన ఎరువులు సకాలంలో అందేలా చర్యలు చేపట్టాలని బీఆర్ఎస్ నాయకులు కోరారు. ప్రభుత్వం వెంటనే స్పందించి రైతులకు డీఏపీ ఎరువులను అందుబాటులో ఉంచడంతో పాటు, నకిలీ ఎరువుల విక్రయాలపై కఠిన చర్యలు తీసుకోకపోతే బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో రైతులతో కలిసి పెద్ద ఎత్తున ఆందోళనలు, నిరసన కార్యక్రమాలు చేపడతామని బీఆర్ఎస్ నాయకులు హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ మండల అధ్యక్షులు ఆంజనేయులు, మాజీ ఎంపిపి అరవింద్ రావు, మాజీ మున్సిపల్ చైర్మన్ ముకుంద అశోక్, సీనియర్ నాయకులు ప్రవీణ్ రెడ్డి, కౌన్సిలర్లు, మీర్ తాహేర్ అలీ, శివనోళ్ళ భాస్కర్, మాదారం సర్పంచ్ రాములు, ఆసిఫ్ తోపాటు బీఆర్ఎస్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# మోమిన్ పేట్ పోలీస్ స్టేషన్ ను తనిఖీ చేసిన జిల్లా ఎస్పీ

**ప్రతి ఫిర్యాదుపై విచారణ చేపట్టాలి**

**సిబ్బంది విధి నిర్వహణలో అలసత్వం చేయొద్దు**

**వికారాబాద్ జిల్లా ఎస్పీ స్నేహమేహ్రా**






**మోమిన్ పేట్ 29 ప్రజా జ్యోతి :–** వికారాబాద్ జిల్లా మోమిన్‌పేట్ పోలీస్ స్టేషన్‌ను జిల్లా ఎస్పీ స్నేహ మెహ్రా అకస్మికంగా తనిఖీ చేశారు. వార్షిక తనిఖీలు భాగంగా వచ్చిన జిల్లా ఎస్పీ స్నేహమేహ్రా కు వికారాబాద్ డీఎస్పీ అంజయ్య బొకే అందజేసిస్వాగతం పలికారు. తదుపరి పోలీసు సిబ్బంది ఎస్పీకి గౌరవ వందనం చేశారు. విధి నిర్వహణలో ఉన్న పోలీస్ సిబ్బంది క్రమశిక్షణ, విధి నిర్వహణపై అరా తీశారు. యూనిఫాం నిర్వహణ తదితర అంశాలను ఎస్పీ పరిశీలించారు. పోలీసు సిబ్బంది ఎప్పుడు క్రమశిక్షణతో పాటు విధులు నిర్వర్తించడంలో అలసత్వం వహించకుండా ప్రజలతో మర్యాదపూర్వకంగా వ్యవహరించాలని సూచించారు.అనంతరం పోలీస్ స్టేషన్‌లోని జనరల్ డైరీ, ఎఫ్ఐఆర్ రిజిస్టర్, స్టేషన్ హౌస్ రికార్డులు, క్రైమ్ రికార్డులు, పెండింగ్ కేసుల పురోగతి, హిస్టరీ షీటర్లు, రౌడీ షీటర్లు, బైండోవర్ కేసులు, మహిళలు, చిన్నారులకు సంబంధించిన కేసుల దర్యాప్తు వంటి వాటిపై క్షుణ్ణంగా పరిశీలించారు,ూాజుూా కేసుల పురోగతి, చీఞూా కేసులు, ఆస్తుల నిర్వహణ, మాల్ఖానా, స్టేషన్ పరిశుభ్రత, రికార్డుల నిర్వహణ, జజుచీూ నమోదు, వ–ఘుఎంఫ్త్రుఝు అమలు తదితర అంశాలను క్షుణ్ణంగా పరిశీలించి అధికారులకు అవసరమైన సూచనలు చేశారు.

పోలీస్ స్టేషన్‌లో ఏర్పాటు చేసిన జశీఎఝఅ౦ డ జశీత్‌తీశీశ్రీ వ్యవస్థ, సీసీటీవీ కెమెరాల పనితీరు, వికారాబాద్ రక్షణ నేత్రం కార్యక్రమం కింద ఏర్పాటు చేసిన కెమెరాల వినియోగం, గ్రామాలు మరియు పట్టణ ప్రాంతాల్లో నిఘా వ్యవస్థను మరింత పటిష్టంగా నిర్వహించాలని సూచించారు. అదేవిధంగా ఎఅశ్రీశ్రీఖస్త్రవ ాశీశ్రీఅషవ ాటటఅషవతీం (ఫూాం) గ్రామస్థాయిలో ప్రజలతో నిరంతరం సమన్వయం పెంపొందిస్తూ,వికారాబాద్ సురక్ష మిత్ర కార్యక్రమం లో భాగంగా గ్రామాల్లో శాంతిభద్రతల పరిరక్షణ, సైబర్ నేరాలపై అవగాహన, మహిళలు మరియు చిన్నారుల భద్రత, మాదకద్రవ్యాల నిర్మూలన, ట్రాఫిక్ నిబంధనలపై ప్రజల్లో చైతన్యం కల్పించేందుకు మరింత చురుకుగా పనిచేయాలని సూచించారు. ఈ సందర్భంగా ఎస్పీ గారు మాట్లాడుతూ, ప్రజలకు సత్వర, పారదర్శక, నాణ్యమైన పోలీసు సేవలు అందించడం ప్రతి పోలీసు అధికారి ప్రధాన బాధ్యత అని పేర్కొన్నారు. పోలీస్ స్టేషన్‌కు వచ్చే ప్రతి ఫిర్యాదుదారుడితో మర్యాదపూర్వకంగా వ్యవహరిస్తూ, వారి సమస్యలను సత్వరమే పరిష్కరించే దిశగా చర్యలు తీసుకోవాలని సూచించారు. పెండింగ్ కేసుల దర్యాప్తును వేగవంతం చేయడంతో పాటు, నేరాల నియంత్రణ, విజిబుల్ పోలీసింగ్, రాత్రి గస్తీ, అనుమానాస్పద వ్యక్తుల తనిఖీలు, సైబర్ నేరాల నివారణ, మహిళల భద్రత, రోడ్డు భద్రత, కమ్యూనిటీ పోలీసింగ్ కార్యక్రమాల అమలుపై ప్రత్యేక దృష్టి సారించాలని అధికారులను ఆదేశించారు. అనంతరం ఎస్పీ గారు పోలీస్ స్టేషన్ ఆవరణలో మొక్కను నాటడం జరిగింది.

ఈ కార్యక్రమంలో వికారాబాద్ డీఎస్పీ శ్రీ అంజయ్య, మోమిన్‌పేట్ సర్కిల్ ఇన్‌స్పెక్టర్ శ్రీ జి. వెంకట్, మోమిన్‌పేట్ ఎస్ఐ శ్రీ భారత్ భూషణ్, పోలీసు అధికారులు, సిబ్బంది మరియు ఇతర శాఖ సిబ్బంది పాల్గొన్నారు.

# గురువులు సమాజానికి మార్గదర్శకులు.

**డాక్టర్ ఏ. చంద్రప్రియ**

**మోమిన్‌పేట్ జులై 29( ప్రజా జ్యోతి)** గురుపూజోత్సవాన్ని పురస్కరించుకుని మోమిన్ పేట మండల ప్రజలకు మన చంద్ర ఫౌండేషన్ చైర్మన్ డాక్టర్ ఏ. చంద్రప్రియ హృదయపూర్వక శుభాకాంక్షలు బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. సమాజ నిర్మాణంలో గురువుల పాత్ర అత్యంత కీలకమని, విద్యార్థుల్లో జ్ఞానం, క్రమశిక్షణ, విలువలను పెంపొందించడంలో గురువులు చేస్తున్న సేవలు చిరస్మరణీయమని పేర్కొన్నారు.గురువులను గౌరవించడం భారతీయ సంస్కృతిలో గొప్ప సంప్రదాయమని, ప్రతి ఒక్కరూ తమ జీవితంలో మార్గనిర్దేశం చేసిన గురువులను ఈ సందర్భంగా స్మరించుకోవాలని సూచించారు. గురువుల ఆశీస్సులతో ప్రతి విద్యార్థిని, విద్యార్థులు ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ఆకాంక్షిస్తూ, మండల ప్రజలందరికీ గురుపూజోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు.



# మేడ్చల్‌లో గురుపౌర్ణమి వేడుకలు



**మేడ్చల్, జూలై 29 (ప్రజాజ్యోతి):** గురుపౌర్ణమి సందర్భంగా మేడ్చల్ పట్టణంలోని శ్రీ షిర్డీ సాయిబాబా దేవాలయంలో బుధవారం ప్రత్యేక పూజలు, అభిషేకాలు, గురుపూజ, భజనలు, మహామంగళహారతి, అన్నదాన కార్యక్రమాలు నిర్వహించారు. ఆలయాన్ని విద్యుత్ దీపాలు, పుష్పాలతో అలంకరించగా, పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు. ఆలయ ట్రస్ట్ ఫౌండర్ ధాత్రిక సింహం ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమానికి ఎమ్మెల్యే చామకూర మల్లారెడ్డి హాజరై ప్రత్యేక పూజలు నిర్వహించారు. గురుపౌర్ణమి భారతీయ సంస్కృతిలో గురువులను స్మరించుకునే పవిత్ర దినమని, సాయిబాబా బోధించిన సేవ, ప్రేమ, సహనం, సమానత్వం వంటి విలువలను ఆచరించాలని సూచించారు. ఆలయ అభివృద్ధికి సహకారం అందిస్తామని తెలిపారు. కాంగ్రెస్ మాజీ జిల్లా అధ్యక్షుడు హరివర్ధన్ రెడ్డి, బీజేపీ మున్సిపాలిటీ అధ్యక్షురాలు జల్లి శైలజ హరినాథ్ గురుపౌర్ణమి ప్రాధాన్యాన్ని వివరించారు. కార్యక్రమంలో పలువురు ప్రజాప్రతినిధులు, వివిధ రాజకీయ పార్టీల నాయకులు, ఆలయ ట్రస్ట్ సభ్యులు, భక్తులు పాల్గొన్నారు.

# మైసిరెడ్డిపల్లిలో రూ.10 లక్షలతో వాటర్ పైప్‌లైన్ పనులకు శ్రీకారం



**మేడ్చల్ జూలై 29 (ప్రజాజ్యోతి):** ఎల్లంపేట్ మున్సిపాలిటీ పరిధి 22వ వార్డులోని మైసిరెడ్డిపల్లిలో రూ.10 లక్షల నిధులతో చేపట్టనున్న వాటర్ పైప్‌లైన్ పనులకు బుధవారం కౌన్సిలర్ సద్ది నిషిత బుచ్చిరెడ్డి కొబ్బరికాయ కొట్టి ప్రారంభించారు. ఈ సందర్భంగా కౌన్సిలర్ సద్ది నిషిత బుచ్చిరెడ్డి మాట్లాడుతూ, 22వ వార్డు ప్రజలకు మెరుగైన తాగునీటి సౌకర్యం కల్పించడమే మా లక్ష్యమని, ప్రజలకు అవసరమైన మౌలిక వసతులను దశలవారీగా అభివృద్ధి చేస్తూ ప్రతి ఇంటికి నాణ్యమైన తాగునీరు అందేలా చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు.మున్సిపల్ కమిషనర్ కృష్ణారెడ్డి, మున్సిపల్ చైర్‌పర్సన్ లౌడియా శ్రీదేవి, కౌన్సిలర్ అర్చన శ్రీనివాస్ ముదిరాజ్ పాల్గొని పనుల ప్రారంభోత్సవంలో పాల్గొన్నారు.

# కంటి ఆరోగ్యంపై అప్రమత్తంగా ఉండాలి

**కౌన్సిలర్ బండారి శైలజ ఆగిరెడ్డి**

**ఉచిత మెగా కంటి వైద్య శిబిరానికి విశేష స్పందన**





**చేవెళ్ల జూలై 29(ప్రజా జ్యోతి):** కంటి ఆరోగ్యాన్ని నిర్లక్ష్యం చేయకుండా ప్రతి ఒక్కరూ సకాలంలో పరీక్షలు చేయించుకోవాలని కౌన్సిలర్ బండారి శైలజ ఆగిరెడ్డి సూచించారు. పుష్పగిరి ఐ ఫౌండేషన్ సహకారంతో, ఎం.డి. అబ్దుల్ గని ఆధ్వర్యంలో నిర్వహించిన మెగా ఉచిత కంటి వైద్య శిబిరం కార్యక్రమంలో కౌన్సిలర్ శైలజ ఆగి రెడ్డి పాల్గొని మాట్లాడుతూ.. గ్రామీణ ప్రాంత ప్రజలకు ఉచిత కంటి పరీక్షలు నిర్వహించి, అవసరమైన వారికి మెరుగైన వైద్య సేవలు అందించడం అభినందనీయమన్నారు. ఇటువంటి సేవా కార్యక్రమాలు సమాజానికి ఎంతో మేలు చేస్తాయని చెప్పారు. ఈ సేవా కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించిన ఎం.డి. అబ్దుల్ గనిని ఆమె అభినందించారు. ప్రజలు ఉచిత వైద్య శిబిరాలను సద్వినియోగం చేసుకుని కంటి సమస్యలను ముందుగానే గుర్తించి చికిత్స పొందాలని కోరారు. ప్రజల ఆరోగ్యం కోసం సేవాభావంతో పనిచేస్తున్న సంస్థలు, సేవకుల కృషి ప్రశంసనీయమని అన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కౌన్సిలర్ మద్దెల శ్రీనివాస్, సర్పంచుల సంఘం మాజీ అధ్యక్షుడు రెడ్డి శెట్టి మధుసూదన్ గుప్తా, మాజీ వైస్ ఎంపీపీ కర్నె శివ ప్రసాద్, మాజీ ఉపసర్పంచ్ టేకులపల్లి శ్రీనివాస్ యాదవ్, నాయకులు అబ్దుల్ అజీజ్, రెడ్డి శెట్టి సాయి సచిన్, వైద్యులు యశ్వంత్ త్రివేణి శివ మెడికల్ సిబ్బంది ఖాన్, ఫయాజ్ అహ్మద్ అజీమ్ మొండివాగు గ్రామస్తులు పాల్గొన్నారు.

# రాజీవ్,ఇందిరమ్మ కాలనీల వద్ద స్పీడ్ బ్రేకర్లు ఏర్పాటు చేయాలి

**వాహనాల రాకపోకలతో ప్రయాణికులు, విద్యార్థులకు ఇబ్బందులు**

**రెండు వైపులా బస్ స్టాఫ్ ఏర్పాటు చేయాలని ప్రయాణికుల విన్నపం**



**తాండూరు జులై 29 ప్రజా జ్యోతి :**–వికారాబాద్ జిల్లా తాండూరు పట్టణ సమీపంలోని రాజీవ్, ఇందిరమ్మ కాలనీల వద్ద ప్రణికులు,విద్యార్థుల సౌకర్యార్థం బస్ స్టాప్ ఏర్పాటు చేయాలని స్థానిక కాలనీలకు చెందిన ప్రజలు కోరుతున్నారు. తాండూరు, హైదరాబాదు ప్రధాన రోడ్డు మార్గం కావడంతో వాహనాల రద్దీ కూడ అధికంగా ఉంటుందని చెప్పారు. ఇందిరమ్మ, రాజీవ్ కాలనీ నుండి ఇతర ప్రాంతాలకు వెళ్లి విద్యను అభ్యసించే వందలాది మంది విద్యార్థులతో పాటు, ప్రయాణికులకు ఇబ్బందిగా మారిందని స్థానికులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఆర్టీసీ అధికారులతో పాటు ప్రజాప్రతినిధులు స్పందించి రెండువైపులా కూడ ఆర్టీసీ బస్ స్టాప్ ను ఏర్పాటు చేయాలని కోరుతున్నారు. అదేవిధంగా వాహనాల రాకపోకలలో వేగాన్ని నియంత్రించే విధంగా స్పీడ్ బ్రేకర్లు గాని నియంత్రణ కోసం ప్రత్యేక చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.

# ఇష్టానుసారంగా అసైన్డ్ భూమిలో ఎర్రమట్టి తవ్వకాలు

లక్ష్మీనారాయణపూర్--మైల్వార్ హైవే రోడ్డు పనుల పేరుతో మట్టి తరలింపు
అసైన్డ్ భూమి రైతులకు సాగుకా.. ఎర్రమట్టి అమ్మకానికా? అని గ్రామస్తుల ప్రశ్న
మైనింగ్, రెవెన్యూ అధికారులు పరిశీలించినా యథావిధిగా తవ్వకాలు
అధికారుల ఆదేశాలను బేఖాతరు చేసిన కాంట్రాక్టర్?
చర్యలు ఎక్కడ?.. సమాధానం చెప్పని అధికారులు
ప్రభుత్వ ఆదాయానికి గండి పడుతోందని ఆరోపణలు
స్థానిక అధికారుల తీరుపై గ్రామస్తుల విమర్శలు
అసైన్డ్ పట్టాదారునికి తెలియకుండానే ఎర్రమట్టి తవ్వకాలంటూ ఆరోపణ
వినతిపత్రాలు పట్టించుకోకపోవడంతో ప్రజావాణిలో ఫిర్యాదు చేసిన భూయజమాని బాలకృష్ణ






**బషీరాబాద్, జూలై 29 (ప్రజా జ్యోతి):** వికారాబాద్ జిల్లా బషీరాబాద్ మండలం నవల్గా గ్రామ పరిధిలోని సర్వే నంబర్ 257లో అసైన్డ్ భూమిలో ఎర్రమట్టి తవ్వకాలు కొనసాగుతున్నాయని గ్రామస్తులు ఆరోపిస్తున్నారు. లక్ష్మీనారాయణపూర్--మైల్వార్ హైవే రోడ్డు నిర్మాణ పనులకు అవసరమనే పేరుతో ఈ భూమి నుంచి భారీ ఎత్తున ఎర్రమట్టిని తవ్వి తరలిస్తున్నారని వారు పేర్కొంటున్నారు. ఈ భూమి సాగు కోసం ప్రభుత్వం అసైన్డ్ చేసినదని, అలాంటి భూమిని ఎర్రమట్టి విక్రయానికి వినియోగించడం ఎంతవరకు సమంజసమని గ్రామస్తులు ప్రశ్నిస్తున్నారు. ఈ వ్యవహారంపై రెవెన్యూ, మైనింగ్ శాఖ అధికారులు గతంలో స్థలాన్ని పరిశీలించి తవ్వకాలు ఆ రోజు వరకు ఆపడం జరిగింది కానీ మరుసటి రోజు నుంచి, తవ్వకాలు మాత్రం యథావిధిగా కొనసాగుతున్నాయని ఆరోపిస్తున్నారు. అధికారులు తవ్వకాలను నిలిపివేయాలని మౌఖికంగా ఆదేశించినప్పటికీ, కాంట్రాక్టర్ వాటిని పట్టించుకోకుండా భారీ యంత్రాలతో మట్టిని తరలిస్తున్నాడని స్థానికులు ఆరోపిస్తున్నారు. నిబంధనలకు విరుద్ధంగా తవ్వకాలు జరుగుతున్నాయనే ఫిర్యాదులు ఉన్నప్పటికీ, ఇప్పటివరకు ఎలాంటి చర్యలు తీసుకోకపోవడంపై గ్రామస్తులు అసంతృప్తి వ్యక్తం అసైన్డ్ భూమి పట్టాదారునికి పూర్తి సమాచారం లేకుండానే తవ్వకళ్ళు నిర్వహిస్తున్నారని భూ యజమాని దాసరి బాలకృష్ణ ఆరోపించారు. ఈ విషయంపై పలుమార్లు సంబంధిత అధికారులకు వినతి పత్రాలు అందజేసిన స్పందన రాకపోవడంతో సోమవారం జిల్లా ప్రజావాణిలో ఫిర్యాదు చేసినట్టు ఆయన పేర్కొన్నారు. అనుమతులు విరుద్ధంగా ఎర్రమ్మటి తరలింపు జరిగితే ప్రభుత్వానికి రావలసిన ఆదాయానికి గండి పడే అవకాశం ఉందని గ్రామస్తులు పేర్కొంటున్నారు. ఈ వ్యవహారంపై సమగ్ర విచారణ జరిపి వాస్తవాలు వెలుగులోకి తీసుకువచ్చి అక్రమాలు జరిగి ఉంటే బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని వారు డిమాండ్ చేస్తున్నారు. ఈ ఆరోపణలపై సంబంధిత రెవెన్యూ మైనింగ్ శాఖ అధికారులు మరియు కాంట్రాక్టర్లు స్పందన కోసం ప్రయత్నించగా వార్త రాసే సమయానికి అధికారిక స్పందన రాలేదు.

# యోగాసనాలతో మానసిక ప్రశాంతత

తెలంగాణ గురుకుల పాఠశాలలో యోగ తరగతులు ప్రారంభం
చదువుతో పాటు వ్యక్తిగత ఆరోగ్యం పైన నిర్లక్ష్యం చేయొద్దు
తాండూరు మున్సిపల్ చైర్ పర్సన్ నీరజ బాల్ రెడ్డి





**తాండూరు జులై 29 ప్రజా జ్యోతి** :- నిత్యం యోగాసనాలతో మానసిక ప్రశాంతత లభిస్తుందని తాండూరు మున్సిపల్ చైర్ పర్సన్ నీరజ బాల్రెడ్డి సూచించారు. తాండూరు మండలం ఖాంజాపూర్ గ్రామ సమీపంలోని తెలంగాణ గురుకుల పాఠశాలలో తాండూర్ మున్సిపల్ చైర్ పర్సన్ నీరజ బాల్ రెడ్డి యోగ తరగతులను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రెసిడెన్షియల్ పాఠశాలలో విద్యార్థులకు ఏ విధంగానైతే ఉదయం అల్పాహారం ఇస్తున్నారో అదేవిధంగా రాష్ట్రవ్యాప్తంగా ప్రభుత్వం పాఠశాలలో విద్యను అభ్యసిస్తూ విద్యార్థులందరికీ కూడా వర్తింపజేసే విధంగా ప్రణాళిక చేశారని గుర్తు చేశారు. తాండూరు ఎమ్మెల్యే బుయ్యని మనోహర్ రెడ్డి ప్రత్యేక చొరవతో తాండూర్ గురుకులాల్లోని విద్యార్థులకు మెరుగైన వసతులు కల్పిస్తున్నామన్నారు. నేటి నుంచి తెలంగాణ రెసిడెన్షియల్ స్కూల్లో నిత్యం యోగా తరగతులు నిర్వహించడం కోసం ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. విద్యార్థులు బాల్యం నుంచే యోగా అలవాటు చేసుకోవడం మంచిదని చెప్పారు. చదువుతో పాటు వ్యక్తి గత ఆరోగ్యానికి కూడా సమాన ప్రాధాన్యత ఇవ్వాలని సూచించారు. విద్యార్థులు ప్రతిరోజూ ఆటలు ఆడటంతో పాటు సాంస్కృతిక కార్యక్రమాల్లో పాల్గొనడం కూడా వారి వ్యక్తిత్వ వికాసానికి ఎంతో దోహదపడుతుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో యోగా గురూజీ ప్రవీణ్, పాఠశాల ప్రిన్సిపాల్, ఉపాధ్యాయ బృందం, విద్యార్థులు పాల్గొన్నారు.

# శ్రీకృష్ణ మందిరము లో గీతా జ్ఞాన గురు భక్త మండలి ఆధ్వర్యంలో ఘనంగా గురు పూర్ణిమ వేడుకలు.

**కొడంగల్ జూలై 29 ప్రజా జ్యోతి న్యూస్** : కోడంగల్ నియోజకవర్గంలోని బొంరాస్పేట్ మండలం చిల్ముల్ మైలారం గ్రామంలో గల శ్రీకృష్ణ మందిరంలో గీతా జ్ఞాన గురు భక్త మండలి ఆధ్వర్యంలో గురు పూర్ణిమ వేడుకలు భక్తిశ్రద్ధలతో ఘనంగా నిర్వహించారు . మొదటగా శ్రీకృష్ణ భగవానుడికి ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించిన అనంతరం భక్తులు, శిష్యులు గురువు శ్రీ సద్గురు రామ బ్రహ్మానంద స్వాముల వారికి గురుపూజోత్సవ కార్యక్రమం నిర్వహించారు . అనంతరం గురువుగారు మాట్లాడుతూ మాట్లాడుతూభారతీయ సంస్కృతిలో గురువుకు ఉన్న అత్యున్నత స్థానాన్ని గురువుగారి యొక్క ప్రాశస్త్యాన్ని వివరించారు. ఈ సందర్భంగా భగవద్గీత పారాయణం, గురు పూజోత్సవ కార్యక్రమం అనంతరం భజనలు మరియు ఆధ్యాత్మిక ప్రవచనాలు నిర్వహించారు. ధర్మం, క్రమశిక్షణ, నిస్వార్థ సేవ, సద్గుణాలు మరియు ఆధ్యాత్మిక విలువలను జీవితంలో ఆచరించాలని గురువు శ్రీ సద్గురు రామ బ్రహ్మానంద స్వాముల వారు బోధించారు. కార్యక్రమంలో భక్తాదులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. అనంతరం భక్తులు, శిష్యులు గురువుల ఆశీర్వాదాలు పొందారు. కార్యక్రమం అనంతరం భక్తులకు తీర్థ ప్రసాదాలు అందజేశారు , సమాజంలో ఆధ్యాత్మిక చైతన్యం, నైతిక విలువలు మరియు సత్సంకల్పాలను పెంపొందించడంలో ఇటువంటి కార్యక్రమాలు ముఖ్యమైన పాత్ర పోషిస్తాయని తెలిపారు.



# అల్వాల్ భూ నిర్వాసితులతో సమావేశమైన అదనపు కలెక్టర్

గజానికి రూ.1,10,000 చెల్లించడానికి నిర్ణయం

**బోయిన్ పల్లి,జూలై 29.(ప్రజా జ్యోతి):** ఎలివేటెడ్ కారిడార్ కు భూములు ఇచ్చిన అల్వాల్ నిర్వాసితులకు గజానికి రూ.1,10,000 ల చొప్పున చెల్లిస్తామని జిల్లా భూ సేకరణ శాఖ తేల్చి చెప్పింది. జెబిఎస్ నుంచి శామీర్ పేట్ వరకు నిర్మించనున్న ఎలివేటెడ్ కారిడార్ కింద భూములు కోల్పోయిన అల్వాల్ భూ నిర్వాసితులతో బుధవారం జిల్లా అదనపు కలెక్టర్ విజయేందర్ రెడ్డి, జిల్లా భూ సేకరణ అధికారి మాలతి లు కలెక్టరేట్ లో సమావేశమయ్యారు. ఈ సందర్భంగా జిల్లా అదనపు కలెక్టర్ విజయేందర్ రెడ్డి ఈ విషయాన్ని అల్వాల్ భూ నిర్వాసితులకు వివరించారు. ప్రభుత్వం నిర్ణయించిన ఈ రేటు కు సమ్మతించి, కారిడార్ నిర్మాణానికి సహకరించాలని కోరారు.నెల రోజుల లోపల అల్వాల్ నిర్వాసితులకు పరిహారం చెల్లించి, భూ సేకరణను పూర్తి చేసి, హెచ్.ఎం.డి.ఏ కు అప్పగిస్తామన్నారు.





# గురు పూర్ణిమ సందర్భంగా ఏబీవీపీ ఆధ్వర్యంలో గురువులకు ఘన సన్మానం



**కొడంగల్ జులై 29 ప్రజా జ్యోతి న్యూస్** : పవిత్రమైన గురు పూర్ణిమ సందర్భంగా అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ (ఏబీవీపీ) కొడంగల్ శాఖ ఆధ్వర్యంలో ప్రభుత్వ జూనియర్ కళాశాల, కొడంగల్, ప్రభుత్వ డిగ్రీ కళాశాల, కొడంగల్ మరియు ప్రభుత్వ జూనియర్ కళాశాల, బొంరాస్‌పేట్‌లలో గురువులను శాలువాలతో ఘనంగా సన్మానించి వారి ఆశీర్వాదాలను పొందారు. ఈ సందర్భంగా ఏబీవీపీ కార్యకర్తలు మాట్లాడుతూ, “గురువు అనేవారు కేవలం పాఠాలు చెప్పేవారు మాత్రమే కాదు, విద్యార్థుల వ్యక్తిత్వాన్ని తీర్చిదిద్దే శిల్పులు. సమాజానికి ఆదర్శవంతమైన పౌరులను అందించే మహోన్నత బాధ్యత గురువులదే” అని పేర్కొన్నారు. భారతీయ సంస్కృతిలో గురువుకు అత్యున్నత స్థానం ఉందని, గురువు చూపే మార్గమే విద్యార్థి జీవితాన్ని ఉన్నత శిఖరాలకు తీసుకెళ్తుందని తెలిపారు. ప్రతి విద్యార్థి తన గురువును గౌరవించి, వారి బోధనలను జీవితంలో ఆచరించాలని పిలుపునిచ్చారు. 0ఈ కార్యక్రమం లో ఏబీవీపీ కార్యకర్తలు, కళాశాల అధ్యాపకులు మరియు విద్యార్థులు పాల్గొని గురు--శిష్య సంప్రదాయానికి తమ గౌరవాన్ని తెలియజేశారు.

# నవీన ఆదర్శ హై స్కూల్ లో ఘనంగా గురుపూజోత్సవం



**కొడంగల్ జులై 29 ప్రజా జ్యోతి న్యూస్** : ఘనంగా గురుపూజోత్సవాన్ని నిర్వహించిన నవీన ఆదర్శ హైస్కూల్ విద్యార్థులు ఉపాధ్యాయ బృందం. వాస్య మహర్షి జయంతి పురస్కరించుకొని గురుపూజోత్సవాన్ని ఘనంగా నిర్వహించిన నవీన ఆదర్శ స్కూల్ విద్యార్థులు ఉపాధ్యాయ బృందం.. ముందుగా వ్యాస్య మహర్షి చిత్రపటానికి పూలమాల వేసి గురుపూజోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు ఈ కార్యక్రమంలో విద్యార్థులు గురువులని పూల మాల శాలువాతో సత్కరించి ఘనంగా గురుపూజోత్సవాన్ని నిర్వహించారు.. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్ డివి నరేష్ రాజ్ స్కూల్ ఫౌండర్ డి.లక్ష్మి వెంకటయ్య ఉపాధ్యాయ బృందం పాల్గొన్నారు.

# రైతులు నాణ్యమైన విత్తనాలు కొనుగోలు చేయాలి.

వ్యవసాయ శాఖ అధికారి జి. తులసి




**దౌల్తాబాద్ జులై 29(ప్రజాజ్యోతి):** దౌల్తాబాద్ మండలం లోని వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో దౌల్తాబాద్ రైతు వేదికలో బుధవారం విత్తన మేళా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో రైతులకు నాణ్యమైన ధృవీకరించబడిన విత్తనాల వినియోగం, విత్తనాల ఎంపికలో తీసుకోవాల్సిన జాగ్రత్తలు, ప్రభుత్వ సూచించిన పంట రకాల సాగు, విత్తనాల కొనుగోలు సమయంలో తప్పనిసరిగా బిల్లు తీసుకోవాల్సిన అవసరం వంటి అంశాలపై అవగాహన కల్పించారు.ఈ కార్యక్రమంలో దౌల్తాబాద్ గ్రామ సర్పంచ్ శ్రీనివాస్ రెడ్డి, ఉప సర్పంచ్ సావిత్రమ్మ అశప్ప, గ్రామస్థులు దస్తప్ప, సాయిలు, విత్తన డీలర్లు గోపి, విజయ సింహా, వ్యవసాయ అధికారి జి తులసి, ఏ ఈ ఓ వైష్ణవి మరియు రైతులు పాల్గొన్నారు.

# కోర్టు కేసు భూమిపై పంచనామా నిర్వహించిన ఎస్ఐ విఠల్



**బషీరాబాద్, జులై 29 -- ప్రజా జ్యోతి** వికారాబాద్ జిల్లా బషీరాబాద్ మండలం నవాంద్గి గ్రామ శివారులోని సర్వే నంబర్ 6/17, 1:04 గుంటలు ఉన్న అసైన్డ్ భూమికి సంబంధించిన కోర్టు వివాదంపై బుధవారం బషీరాబాద్ ఎస్ఐ విఠల్ పంచనామ నిర్వహించారు.స్థానికుల కథనం ప్రకారం, ఈ భూమి గతంలో యాదయ్య (యాద్‌రెడ్డి) పేరిట అసైన్ చేయబడింది. ఆయన మరణానంతరం ఆయన భార్య కమలమ్మ స్టేట్ బ్యాంకులో స్కావెంజర్‌గా పనిచేశారు. కమలమ్మ 2014లో మరణించగా, వారికి వారసులు లేరని గ్రామస్తులు తెలిపారు. ఈ నేపథ్యంలో ఆ భూమి నవాంద్గి గ్రామానికి చెందిన ప్రశాంత్‌రెడ్డి తండ్రి పాపిరెడ్డి పేరిట2024 సంవత్సరంలో పట్టా చేయబడిందని, అసైన్డ్ భూమిని అర్హులైన నిరుపేద కుటుంబాలకు కేటాయించాల్సి ఉండగా, భూస్వాములకు,భూములు కలిగిన వ్యక్తికి ఎలా పట్టా మంజూరు చేశారంటూ గ్రామానికి చెందిన ఓ వ్యక్తి కోర్టును ఆశ్రయించినట్లు సమాచారం.కోర్టు ఆదేశాల మేరకు వాస్తవ పరిస్థితులను నిర్ధారించేందుకు ఎస్ఐ విఠల్ సంఘటనా స్థలానికి వెళ్లి భూమి నాలుగు దిక్కుల సరిహద్దులకు సంబంధించిన వివరాలను పొరుగు భూయజమానులను అడిగి తెలుసుకుని పంచనామ నిర్వహించారు.పంచనామ నివేదికను సంబంధిత పై అధికారులకు సమర్పిస్తామని ఎస్ఐ విఠల్ తెలిపారు. కోర్టు విచారణ అనంతరం తదుపరి చర్యలు చేపట్టనున్నట్లు సమాచారం. ఈ కార్యక్రమంలో కానిస్టేబుల్ అశోక్, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# ఎస్‌బిఐ హైదరాబాద్ సర్కిల్ అంతర్జాతీయ పులుల దినోత్సవాన్ని పురస్కరించుకుని నెహ్రూ జూలాజికల్ పార్క్‌లో ఐదు పులులను దత్తత తీసుకుంది

**హైదరాబాద్, జూలై 29**, 2026: పర్యావరణ పరిరక్షణ, వన్యప్రాణుల సంరక్షణ పట్ల తన నిబద్ధతను మరోసారి చాటుతూ, స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (ఎస్‌బీఐ) హైదరాబాద్ సర్కిల్ అంతర్జాతీయ పులుల దినోత్సవాన్ని పురస్కరించుకుని హైదరాబాద్‌లోని నెహ్రూ జూలాజికల్ పార్క్‌లో ఐదు పులులను ఒక సంవత్సరం పాటు దత్తత తీసుకుంది. ఈ కార్యక్రమంలో భాగంగా ఎస్‌బీఐ హైదరాబాద్ సర్కిల్ చీఫ్ జనరల్ మేనేజర్ శ్రీ నీలేష్ ద్వివేది, పులుల దత్తత కార్యక్రమం కోసం ?15 లక్షల చెక్కును నెహ్రూ జూలాజికల్ పార్క్ క్యూరేటర్ శ్రీమతి జె. వసంత (ఐఎఫ్ఎస్)కు అందజేశారు. ఈ సందర్భంగా శ్రీ నీలేష్ ద్వివేది మాట్లాడుతూ, వన్యప్రాణుల సంరక్షణ అనేది ప్రతి ఒక్కరి ఉమ్మడి బాధ్యత అని, పర్యావరణ సమతుల్యత మరియు సుస్థిర అభివృద్ధికి తోడ్పడే కార్యక్రమాలకు ఎస్‌బీఐ ఎల్లప్పుడూ మద్దతు ఇస్తుందని తెలిపారు. ఐదు పులులను దత్తత తీసుకోవడం ద్వారా భారతదేశం యొక్క సమృద్ధమైన జీవ




వైవిధ్యాన్ని పరిరక్షించడంతో పాటు, అంతరించిపోతున్న జంతు జాతుల సంరక్షణపై ప్రజల్లో మరింత అవగాహన కల్పించాలనే బ్యాంకు సంకల్పాన్ని ప్రతిబింబిస్తుందని పేర్కొన్నారు.

ఎస్‌బీఐ హైదరాబాద్ సర్కిల్ చేపడుతున్న పర్యావరణ పరిరక్షణ కార్యక్రమాల్లో భాగంగా ఈ చర్య చేపట్టబడింది. నెహ్రూ జూలాజికల్ పార్క్‌తో భాగస్వామ్యం ద్వారా భారతదేశానికి ప్రతీకగా నిలిచే, అంతరించిపోతున్న అరుదైన పులుల సంరక్షణకు అవసరమైన సహాయాన్ని అందించడమే ఈ కార్యక్రమం ప్రధాన ఉద్దేశ్యం.

ఎస్‌బీఐ హైదరాబాద్ సర్కిల్ గురించి

స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా హైదరాబాద్ సర్కిల్ తెలంగాణ రాష్ట్రంలో సుస్థిర అభివృద్ధి, సామాజిక బాధ్యత కార్యక్రమాల అమలులో ముందంజలో కొనసాగుతోంది. ప్రపంచ స్థాయి బ్యాంకింగ్ సేవలను అందించడంతో పాటు పర్యావరణ పరిరక్షణ, విద్య, ఆరోగ్యం, సమాజాభివృద్ధి, ఆర్థిక చేర్పిక (ఫైనాన్షియల్ ఇన్‌క్లూజన్) వంటి రంగాల్లో పలు కార్యక్రమాలను చేపడుతూ సమాజంపై సానుకూలమైన, దీర్ఘకాలిక ప్రభావాన్ని సృష్టించేందుకు కట్టుబడి ఉంది.

# కాంగ్రెస్ కార్యకర్త శంకర్ కుటుంబానికి అండగా ఉంటాం

## రాష్ట్ర విద్యా కమిషన్ సభ్యులు డాక్టర్ చారగొండ వెంకటేష్

**తలకొండపల్లి,జూలై 29 (ప్రజాజ్యోతి)** కాంగ్రెస్ కార్యకర్తలకు రాష్ట్ర ప్రభుత్వం అండగా ఉంటుందని విద్యా కమిషన్ సభ్యులు డాక్టర్ చారకొండ వెంకటేష్ అన్నారు.తలకొండపల్లి మండల పరిధిలోని గట్టుఇప్పలపల్లి గ్రామానికి చెందిన కాంగ్రెస్ యువ నాయకుడు ఏదుల శంకర్ ఇటీవల నాగర్ కర్నూల్ జిల్లా మిడ్జిల్ మండల కేంద్రంలో ఏర్పాటుచేసిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి బహిరంగ సభలో అస్వస్థతకు గురై ప్రవేట్ హాస్పిటల్ లో చికిత్స పొందుతూ దురదృష్టవశాత్తు మరణించారు.కుటుంబ బాధ్యతలను మోస్తున్న శంకర్ మరణంతో వారి కుటుంబ సభ్యులు తీవ్ర ఆవేదనకు గురయ్యారు.ఈ నేపథ్యంలో శంకర్ కుటుంబ సభ్యులు బుధవారం హైదరాబాదులో రాష్ట్ర విద్యా కమిషన్ సభ్యులు డాక్టర్ చారకొండ వెంకటేష్ ని మర్యాదపూర్వకంగా కలిశారు.ఈ సందర్భంగా శంకర్ సోదరి ఏదుల స్వప్నకు ప్రభుత్వం తరపున ఉద్యోగం కల్పించాలని గతంలో ఇచ్చిన





హామీని నెరవేర్చాలని కోరారు.తమ కుటుంబ పరిస్థితిని వివరించి,తగిన సహాయం అందించాలని విజ్ఞప్తి చేశారు.ఈ సందర్భంగా విద్యా కమిషన్ సభ్యులు డాక్టర్ చారగొండ వెంకటేష్ సానుకూలంగా స్పందించి ఆపదలో ఉన్న కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు అందరికీ రాష్ట్ర ప్రభుత్వం అండగా ఉంటుందని ఆయన అన్నారు.శంకర్ కుటుంబ పరిస్థితి,స్థితిగతులను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దృష్టికి తీసుకెళ్తానని తమదైన శైలిలో సమస్యను పరిష్కరించేలా కృషి చేస్తానని ఆయన హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు తలకొండపల్లి జుట్టు తిరుపతి ముదిరాజ్,ఏదుల ఆనంద్,ఏదుల మహేష్,ఏదుల స్వప్న తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణ రాష్ట్రమంతా ఆరుట్ల టీపీఎస్ వైపు చూస్తుంది...

- తల్లిదండ్రుల కలలు సాకారమైతేనే మా కృషికి ఫలితం
- ఆరుట్ల టీపీఎస్‌లో డిగ్రీ కాలేజ్ ఏర్పాటు చేసేందుకు చర్యలు
- భవిష్యత్‌కు బంగారుబాటలు వేయటమే లక్ష్యంగా ప్రభుత్వం దృష్టి ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యే మల్‌రెడ్డి రంగారెడ్డి ఉద్ఘాటన
- గొప్ప లక్ష్యాలతోనే ఉన్నతశిఖరాలకు చేరుకుంటాం: ఏసీఎల్బీ కిరణ్మయి....
- విద్యార్థులు సోషల్ మీడియాకు దూరంగా ఉండాలి: ఏసీపీ రాజు
- అపజయాలే సోఫానాలుగా మార్చుకుని జీవితంలో ఎదగాలి
- విద్యార్థులకు యువనేత మల్‌రెడ్డి అభిషేక్‌రెడ్డి నిర్దేశం
- విద్యార్థులనుద్దేశించి ప్రముఖుల స్ఫూర్తిదాయక ప్రసంగాలు
- వేదికపై తమదైన స్పీచ్‌లతో ఆకట్టుకున్న టీపీఎస్ విద్యార్థులు









**ఇబ్రహీంపట్నం జూలై 29 ప్రజాజ్యోతి:** మారుమూలన ఉన్న ఆరుట్ల గ్రామం వైపు తెలంగాణ రాష్ట్రమంతా చూసేలా, ఇక్కడి ప్రభుత్వ పాఠశాలను తీర్చిదిద్దామని ఇబ్రహీంపట్నం శాసనసభ్యులు మల్‌రెడ్డి రంగారెడ్డి తెలిపారు. తెలంగాణ పబ్లిక్ స్కూల్‌లో డిగ్రీ కాలేజ్ సైతం ఏర్పాటు చేసేందుకు కృషి చేస్తామని ఆయన హామీ ఇచ్చారు. మల్‌రెడ్డి యువశక్తి నేతృత్వంలో ఆరుట్ల టీపీఎస్‌లో జరిగిన "ఇన్‌స్పైర్-2026" కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. రాష్ట్రప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన టీపీఎస్‌ను తమ ప్రాంతంలో తమ పేద ప్రజల కోసం ఏర్పాటు చేయటంలో కీలకపాత్ర పోషించిన ఎమ్మెల్యే మల్‌రెడ్డికి ఈ సందర్భంగా విద్యార్థులు, ఉపాధ్యాయులు ఘనస్వాగతం పలికారు. ఎన్నో కష్టనష్టాలకోర్చి పిల్లల కోసం తాపత్రేయపడుతున్న తల్లిదండ్రుల కలలు సాకారమయ్యేలా, విద్యార్థులు ఉన్నత శిఖరాలను అధిరోహిస్తేనే తమ కృషికి ఫలితం లభించినట్లు భావిస్తామని ఈ సందర్భంగా మల్‌రెడ్డి పేర్కొన్నారు. భవిష్యత్‌కు బంగారుబాటలు వేయటమే లక్ష్యంగా ప్రజాప్రభుత్వం ముందుకు సాగుతోందని ఆయన చెప్పారు. విద్యావ్యవస్థ ప్రక్షాళనలో భాగంగానే ఆరుట్లలో ఈ బృహత్తర కార్యక్రమానికి శ్రీకారం చుట్టామన్న ఎమ్మెల్యే... ప్రతీ మండలంలోనూ ఈ తరహా టీపీఎస్‌ను ఏర్పాటు చేస్తామని చెప్పారు. సామాజిక స్పృహతో భావిభారత పౌరుల జీవితానికి బంగారుబాటలు వేయటానికి ముందుకు వచ్చిన ఆకెళ్ల రాఘవేంద్రని, మల్‌రెడ్డి అభిషేక్‌రెడ్డిని ఈ సందర్భంగా ఎమ్మెల్యే అభినందించారు.

లక్ష్యం పెద్దగా ఉంటేనే గొప్ప విజయాలు: ఏసీఎల్బీ కిరణ్మయి....

విద్యార్థులు ఇప్పటి నుంచి లక్ష్యాన్ని ఎంచుకోవాలని అది కూడా... పెద్ద లక్ష్యంతోనే జీవితంలో గొప్పస్థాయికి ఎదగటం సాధ్యమవుతుందని జిల్లా అడిషనల్ కలెక్టర్ కిరణ్మయి తెలిపారు. ఒకప్పుడు చదువుకోవాలంటే కనీస సౌకర్యాలు కూడా ఉండేవి కావని, ఇప్పుడు ఆ పరిస్థితి లేదన్నారు. ప్రభుత్వం కల్పిస్తున్న సౌకర్యాలను ఉపయోగించుకుని, తమ భవితకు బంగారుబాటలు వేసుకోవాలని ఏసీఎల్బీ సూచించారు.

సోషల్ మీడియాకు పిల్లలు దూరంగా ఉండాలి: ఏసీపీ కేపీవీ రాజు...

మారుతున్న కాలానుగుణంగా విద్యార్థులను పక్కదోవ పట్టించేలా ఎన్నో శక్తులు పుట్టుకువస్తున్నాయని, ఇందులో ఒకటే సోషల్ మీడియాలో కంటెంట్ ఉంటుందని ఇబ్రహీంపట్నం ఏసీపీ కేపీవీ రాజు చెప్పారు. పాఠశాల స్థాయిలో చదువులకు ఎలాంటి ఉపయోగం లేని సోషల్ మీడియాకు విద్యార్థులు పూర్తిగా దూరంగా ఉండాలని ఆయన సూచించారు. తెలిసీతెలియని ప్రాయంలో ఇటీవల కొందరు పిల్లల జీవితాల్లో చోటుచేసుకున్న దుర్ఘటనలను ఈ సందర్భంగా ప్రస్తావించిన ఏసీపీ.... పిల్లలు చదువులపై మాత్రమే దృష్టి పెట్టాలని చెప్పారు. చెడుస్నేహాలకు, చెడ్డవారికి దూరంగా ఉండాలని చెప్పారు.

ఓటమికి కుంగిపోకుండా జీవితంలో ముందుకు సాగాలి: అభిషేక్‌రెడ్డి....

విద్యార్థులంతా అబ్దుల్‌కలాంలాంటి మహోన్నతమైన వ్యక్తులను ఆదర్శంగా తీసుకోవాలని యువనేత మల్‌రెడ్డి అభిషేక్‌రెడ్డి సూచించారు. జీవితంలో గెలుపోటములు సహజమని, ఓటమి ఎదురైనప్పుడు కుంగిపోకుండా వాటినే సోఫానాలుగా మార్చుకుని విజయతీరాలకు చేరుకోవాలని సూచించారు. భవిష్యత్తుకు బంగారుబాటలు వేసుకునే క్రమంలో విద్యార్థులకు తన సహకారం నిరంతరం ఉంటుందని చెప్పారు.

వేదికపై ఆకట్టుకున్న టీపీఎస్ విద్యార్థుల ఉపన్యాసాలు...

ఇన్‌స్పైర్-2026 కార్యక్రమంలో భాగంగా తెలంగాణ పబ్లిక్ స్కూల్‌కు చెందిన విద్యార్థులు సందేశ్, నవ్య వేదికపైకి వచ్చి చేసిన ప్రసంగాలు ఆకట్టుకున్నాయి. ఒకరు తెలుగులో, మరొకరు ఇంగ్లీషులో ప్రసంగిస్తూ.... రాష్ట్ర ప్రభుత్వం తమ పాఠశాలలో కల్పించిన సౌకర్యాలు, విద్యాబోధన గురించి గొప్పగా వివరించటం ప్రముఖులను ఆకట్టుకుంది. వారికి ఎమ్మెల్యే మల్‌రెడ్డి రంగారెడ్డి గారు అభినందనలు తెలిపారు.

విద్యార్థుల కోసం ముందుకొచ్చిన పీటీఏ-యూఎస్ఏ...

రాష్ట్రంలో విద్యాభివృద్ధికి కలాం డైరీ, చెస్ కార్యక్రమం, విద్యావారధి, సంకల్పసిద్ధి కార్యక్రమాలు చేపడుతున్న పిటిఏ - యుఎస్ఏ వారు.... ప్రభుత్వపాఠశాలల్లో విద్యాబోధనలో సహకరించేందుకు ముందుకు వచ్చారు. సంకల్ప సిద్ధి సమ్మర్ క్యాంప్ విజయాలను వివరించిన వారి ప్రతినిధి వరప్రసాద్... ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులకు నాణ్యమైన విద్యా అవకాశాలను అందించే దిశగా ముందుకు సాగుతామని ఈ సందర్భంగా ప్రకటించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు కొంగర విష్ణువర్ధన్ రెడ్డి రమాకాంత్ రెడ్డి, వెదిరె హనుమంత్ రెడ్డి, భరత్ రెడ్డి, మంచాల తహసీల్దార్ ప్రసాద్ రావు, సిఐ మధు, గ్రామ సర్పంచ్, పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు, తల్లిదండ్రులు, పలువురు నేతలు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# అక్రమ వసూళ్లకు పాల్పడుతున్న సర్పంచ్ భర్త గోపాల్ నాయక్ పై చర్యలు తీసుకోవాలి

మదనపల్లి కొత్త తండ గ్రామపంచాయతీ వార్డు సభ్యులు

రంగారెడ్డి జిల్లా కలెక్టర్ కు ఫిర్యాదు చేసిన పంచాయతీ వార్డు సభ్యులు

**రాజేంద్రనగర్, జూలై 29 (ప్రజా జ్యోతి)** అక్రమ వసూళ్లకు పాల్పడుతున్న సర్పంచ్ భర్త గోపాల్ నాయక్ పై చర్యలు తీసుకోవాలని మదనపల్లి కొత్త తండా గ్రామపంచాయతీ వార్డు సభ్యులు డిమాండ్ చేశారు. రంగారెడ్డి జిల్లా శంషాబాద్ మండలం మదనపల్లి కొత్త తండా గ్రామపంచాయతీ సర్పంచ్ పాత్లావత్ బుజ్జి భర్త గోపాల్ నాయక్ అక్రమ వసుళ్లపై మంగళవారం రంగారెడ్డి జిల్లా కలెక్టర్ కు మదనపల్లి కొత్త తండా గ్రామపంచాయతీ వార్డు సభ్యులు జటావత్ బాబు, కొర్ర రామదాసు, కొర్ర భాస్కర్, కొర్ర లాలి,కొర్ర రమేష్ లు లిఖితపూర్వకంగా ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ గ్రామపంచాయతీలో సర్పంచ్ భర్త గోపాల్ నాయక్ మేము కోట్ల రూపాయలు పెట్టి సర్పంచ్ గా గెలిచామని తమకు డబ్బులు కావాలంటూ గ్రామపంచాయతీ పరిధిలోని భూ యజమానులను కొత్తగా నిర్మిస్తున్న నిర్మాణదారులను బెదిరిస్తూ అక్రమవసులకు పాల్పడుతున్నారు అన్నారు. గ్రామపంచాయతీలో చేసిన పనులలో కూడ బిల్లులు ఎక్కువగా చూపించి డ్రా చేసుకుంటున్నారు అన్నారు. ఇల్లు నిర్మిస్తే డోర్ నెంబర్ కావాలంటే లక్ష రూపాయలు ఇవ్వాల్సిందేనని బెదిరిస్తూ వసూలు చేస్తున్నారన్నారు. ఇప్పటివరకు దాదాపు 25 లక్షల పైగా వసూలు చేశారన్నారు. ఇదేంటి అని అడిగిన వార్డు నెంబర్లను, నేను డబ్బులు పెట్టి గెలిచాను మీరు ఏం చేసుకుంటారో చేసుకోని చెప్తున్నారన్నారు. సర్పంచిని కాదని సర్పంచ్ బర్తే సర్పంచ్ గా వ్యవహరిస్తున్నారన్నారు. అవినీతికి పాల్పడుతున్న సర్పంచ్ భర్త పై కఠిన చర్యలు తీసుకోవాలని వార్డు సభ్యులు డిమాండ్ చేశారు.

# నక్షా బాటకు రోడ్డు వేయాలి

రోడ్డు లేక రైతుల అవస్థలు


శాశ్వత రహదారి నిర్మించాలని కలెక్టర్ కు వినతిపత్రం అందజేసిన ఎన్కెపల్లి సర్పంచ్ మైపాల్ రెడ్డి



**చేవెళ్ల జూలై 29(ప్రజా జ్యోతి):** రహదారి సౌకర్యం లేక ఏళ్లుగా ఇబ్బందులు పడుతున్న రైతుల సమస్యను పరిష్కరించాలని కోరుతూ ఎన్కెపల్లి సర్పంచ్ మైపాల్ రెడ్డి రంగారెడ్డి జిల్లా కలెక్టర్ నారాయణ రెడ్డికి వినతిపత్రం అందజేశారు. ఎన్కెపల్లి నుంచి కొత్తపల్లి, ఎర్రవగూడెం, మంచర్లగూడెం గ్రామాలను కలుపుతూ ఉన్న నక్షా బాటలో శాశ్వత రహదారి నిర్మించాలని ఆయన కోరారు. సరైన రోడ్డు లేక రైతులు పొలాలకు వెళ్లడం, వ్యవసాయ పనులకు అవసరమైన ఎరువులు, విత్తనాలు, యంత్రాలను తరలించడం కష్టంగా మారిందని తెలిపారు. పంటలు చేతికొచ్చిన తర్వాత వాటిని మార్కెట్లకు తరలించడంలోనూ రైతులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని పేర్కొన్నారు. ముఖ్యంగా వర్షాకాలంలో ఈ మార్గం బురదమయంగా మారి రాకపోకలు నిలిచిపోతున్నాయని, అత్యవసర సమయాల్లో అంబులెన్సులు సైతం గ్రామాలకు చేరుకోలేని పరిస్థితి నెలకొంటోందని గ్రామస్థులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. రైతుల ఇబ్బందులను దృష్టిలో ఉంచుకుని తక్షణమే రహదారి నిర్మాణానికి చర్యలు తీసుకోవాలని సర్పంచ్ కలెక్టర్‌ను కోరారు. వినతిపై స్పందించిన కలెక్టర్ నారాయణ రెడ్డి.. క్షేత్రస్థాయిలో పరిశీలన జరిపి సమగ్ర నివేదిక అందించాలని ఆర్డీవో, తహసీల్దార్‌లను ఆదేశించారు. రోడ్డు నిర్మాణం పూర్తయితే రైతుల కష్టాలు తీరడంతో పాటు ఎన్కెపల్లి, పరిసర గ్రామాల అభివృద్ధికి కొత్త మార్గం ఏర్పడుతుందని గ్రామస్థులు ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు.

# గురు పౌర్ణిమ వేడుకలు ఘనంగా నిర్వహణ

యోగ సద్గురు మల్లిఖార్జున్ స్వామి సాన్నిధ్యంలో భక్తిశ్రద్ధలతో వేడుకలు గురువును సత్కరించిన ముద్దం నర్సింహ యాదవ్



**బోయిన్ పల్లి, జూలై 29.(ప్రజా జ్యోతి):** గురు పౌర్ణిమ పర్వదినాన్ని పురస్కరించుకుని యోగ సద్గురు మల్లిఖార్జున్ స్వామి సాన్నిధ్యంలో, మాజీ కార్పొరేటర్ ముద్దం నర్సింహ యాదవ్ నివాసంలో గురు పౌర్ణిమ వేడుకలను అత్యంత భక్తిశ్రద్ధలతో ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా వ్యాస మహర్షి చిత్రపటానికి ముద్దం నర్సింహ యాదవ్, యోగ సద్గురు మల్లిఖార్జున్ స్వామి కలిసి పుష్పాంజలి ఘటించి నివాళులర్పించారు.అనంతరం ముద్దం నర్సింహ యాదవ్ యోగ సద్గురు మల్లిఖార్జున్ స్వామిని శాలువాతో ఘనంగా సత్కరించి గురువుపట్ల తన గౌరవాన్ని చాటుకున్నారు.ఈ సందర్భంగా యోగ సద్గురు మల్లిఖార్జున్ స్వామి మాట్లాడుతూ, "భారతీయ సంస్కృతిలో గురువు స్థానం అత్యున్నతమైనది. గురువు జ్ఞాన మార్గాన్ని చూపే దివ్య శక్తి. గురువు ఆశీస్సులతోనే జీవితంలో విజయం, ఆధ్యాత్మిక వికాసం సాధ్యమవుతాయి" అని పేర్కొన్నారు.కార్యక్రమంలో పాల్గొన్న భక్తులు గురువుల ఆశీస్సులు పొందుతూ గురు పౌర్ణిమ వేడుకలను భక్తి శ్రద్ధలతో నిర్వహించారు. అనంతరం ప్రత్యేక పూజలు, ఆశీర్వచనాలు, ప్రసాదాల పంపిణీ కార్యక్రమాలు నిర్వహించారు.

# శక్తి సాయి సాధనాలయెలో భక్తిశ్రద్ధలతో గురు పౌర్ణమి వేడుకలు

## భక్తులను ఆశీర్వదించిన పూజ్య సద్గురు శ్రీ సాయిరాజ్ బాబా





**శామీర్ పేట్, జూలై 29,(ప్రజాజ్యోతి)** మూడుచింతలపల్లి మున్సిపాలిటీ పరిధిలోని ఉద్దెమర్రి శక్తి సాయి సాధనాలయ్ షిర్డీ సాయి ద్వారకామాయి ధాన్య మందిరంలో గురు పౌర్ణమి వేడుకలు భక్తిశ్రద్ధలతో కనుల పండువగా బుధవారం జరిగాయి. ఆలయ వ్యవస్థాపకులు పూజ్య సద్గురు శ్రీ సాయిరాజ్ బాబా ఆధ్వర్యంలో గురు పౌర్ణమి వేడుకల సందర్భంగా సాయిబాబా, గణపతి, దత్తాత్రేయ స్వామి, శివుడు, కుమారస్వామి, దుర్గాదేవి, సరస్వతి దేవి, లక్ష్మీదేవి శ్రీ ఆంజనేయ స్వామి ఆలయాల్లో ప్రత్యేక పూజలు జరిగాయి. అనంతరం ఉదయం నుంచి మధ్యాహ్నం వరకు పూజ్య సద్గురు శ్రీ సాయిరాజ్ బాబా ప్రత్యేక ఆశీర్వాద వచనాలు అందించారు. ప్రతి ఒక్కరూ దయ శాంతి సత్యం ఉండాలన్నారు. గురువు దైవానికి తలవంచినప్పుడే మోక్షమార్గం సిద్ధిస్తుందన్నారు. ప్రజలు సుఖ, శాంతులు, పాడిపంటలతో తో పాటు రాష్ట్రం విలసిల్లాలని సూచించారు.

సాయి నామ జపం తో మారుమరోమట్లగ్రిన శక్తి సాయి సదనాలై ఉద్దెమర్రిలోని షీరిడి సాయి ద్వారకామయి ధ్యాన మందిరంలో సాయిరాజ్ బాబా సందేశంతో భక్తులు మంత్రముగ్ధులయ్యారు. సాయినామా జపంతో ఆలయ ప్రాంగణం మారుమోగిపోయింది. బాబా స్వయంగా మృత్యుంజయ మంత్రాన్ని భక్తులతో ఉచ్చరించడంతో తన్మయత్వం పొందారు. భక్తి గీతాలను ఆలపించిన బాల గణపతి బొల్లారం భజన బృందం ఉద్దెమర్రి లోని శక్తి సాయి సాధనాలయ్ షిర్డీ సాయి ద్వారకామాయి ధాన్య మందిరంలో గురు పౌర్ణమి వేడుకలు బాల గణపతి భజన బృందం భక్తి గీతాలు ఆలపించారు. ఉదయం నుంచి మధ్యాహ్నం వరకు ఆలయంలో బాబాకు ప్రత్యేక హారతులు అర్చనలు అభిషేకాలు నిర్వహించారు.

భక్తుల సౌకర్యార్థం అన్న ప్రసాద వితరణ

ఆలయ ప్రాంగణంలో భక్తుల సౌకర్యార్థం అన్నదానం జరిగింది. ఈవేడుకల్లో నల్గొండ టౌన్ డీఎస్పీ లక్ష్మినారాయణ, గ్రేటర్ హైదరాబాద్, మేడ్చల్-మల్కాజిగిరి, యాదాద్రి-భువనగిరి, సిద్ధిపేట జిల్లాల సరిహద్దు గ్రామాల భక్తులు భారీగా తరలివచ్చారు.

# హెల్మెట్‌తో సురక్షిత ప్రయాణం

ట్రాఫిక్ డీసీపీ శివం ఉపాధ్యాయ







**కొత్తూర్ జులై 29 (ప్రజా జ్యోతి)** హెల్మెట్ ధరించి సురక్షిత ప్రయాణం చేయాలని ట్రాఫిక్ డీసీపీ శివం ఉపాధ్యాయ అన్నారు. బుధవారం ఏసీపీ చంద్రశేఖర్ ఆధ్వర్యంలో హెల్మెంట్ ధరించి వాహనాలు నడపాలని వాహనదారులకు నిర్వహించిన అవగాహన కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా డీసీపీ మాట్లాడుతూ..రోడ్డు ప్రమాదాల్లో తలకు తీవ్ర గాయాలు కాకుండా ఉండేందుకు నాణ్యమైన ఐఎస్ఐ మార్క్ హెల్మెట్‌ను ధరించడం అత్యంత అవసరమని తెలిపారు.ట్రాఫిక్ నిబంధనలను ప్రతి ఒక్కరూ బాధ్యతగా పాటించాలని, అతివేగం, నిర్లక్ష్యంగా వాహనాలు నడపడం, మద్యం సేవించి డ్రైవింగ్ చేయడం వంటి చర్యలు ప్రమాదాలకు ప్రధాన కారణమని డీసీపీ తెలిపారు. వాహనం నడుపుతున్న సమయంలో మొబైల్ ఫోన్ వినియోగించకూడదని, సిగ్నల్స్‌ను గౌరవిస్తూ జీబ్రా క్రాసింగ్‌లు, ట్రాఫిక్ సూచికలను తప్పనిసరిగా పాటించాలని సూచించారు.రోడ్డు భద్రత ప్రతి ఒక్కరి బాధ్యతగా అని పేర్కొన్నారు. ట్రాఫిక్ నియమాలను పాటించడం ద్వారా ప్రమాదాలను తగ్గించవచ్చని తెలిపారు. అనంతరం హెల్మెంట్ లేనివారికి కొత్త హెల్మెంట్ లను కొనిపించారు.ఈ కార్యక్రమంలో ట్రాఫిక్ సిఐ శంకరయ్య,ఎస్ ఐ వెంకటేష్,ట్రాఫిక్ సిబ్బంది పాల్గొన్నారు.

# మాదకద్రవ్యాలపై కఠిన చర్యలు

## డాగ్ స్క్వాడ్ టీం తో ప్రత్యేక తనిఖీ అవగాహన కార్యక్రమం నిర్వహించిన షాబాద్ సీఐ లక్ష్మి రెడ్డి







**షాబాద్, జూలై 29(ప్రజాజ్యోతి)** షాబాద్ పోలీస్ స్టేషన్ పరిధిలో మాదకద్రవ్యాల నిర్మూలన లక్ష్యంగా షాబాద్ సీఐ లక్ష్మీ రెడ్డి ఆధ్వర్యంలో డాగ్ స్క్వాడ్ సహకారంతో ప్రత్యేక తనిఖీలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్సై చెన్నారెడ్డి, షాబాద్ మండలంలోని కుర్వగూడ, లక్ష్మా రావుగూడ గ్రామాల్లో డ్రగ్స్, సైకోట్రోపిక్ పదార్థాల వినియోగం, అక్రమ రవాణా, నిల్వ మరియు విక్రయాలను అరికట్టేందుకు విస్తృతంగా తనిఖీలు చేపట్టారు.గ్రామంలోని ప్రధాన కూడళ్లు, అనుమానాస్పద ప్రాంతాలు, నిర్మానుష్య ప్రదేశాలు, యువత ఎక్కువగా సంచరించే ప్రాంతాల్లో డాగ్ స్క్వాడ్‌తో కలిసి క్షుణ్ణంగా పరిశీలించారు. ఎలాంటి అక్రమ మాదకద్రవ్యాలు లభించకపోయినప్పటికీ, ఇలాంటి తనిఖీలు నిరంతరం కొనసాగుతాయని పోలీసులు స్పష్టం చేశారు.అనంతరం గ్రామస్తులు, యువతతో ప్రత్యేక అవగాహన సమావేశం నిర్వహించి మాదకద్రవ్యాల వినియోగం వల్ల కలిగే శారీరక, మానసిక, ఆర్థిక, సామాజిక దుష్పరిణామాలను వివరించారు. డ్రగ్స్‌కు అలవాటు పడితే కుటుంబాలు, భవిష్యత్ జీవితం, విద్య, ఉపాధిపై తీవ్ర ప్రభావం చూపుతుందని తెలిపారు.ఎవరైనా డ్రగ్స్, గంజాయి లేదా ఇతర నిషేధిత మాదక పదార్థాల విక్రయం, నిల్వ, రవాణా లేదా వినియోగానికి సంబంధించిన సమాచారం తెలిసిన వెంటనే సమీప పోలీస్ స్టేషన్‌కు లేదా డయల్ 100 ద్వారా పోలీసులకు సమాచారం అందించాలని కోరారు.సమాచారం ఇచ్చిన వారి వివరాలను గోప్యంగా ఉంచుతామని హామీ ఇచ్చారు.మాదకద్రవ్యాల నిర్మూలనలో ప్రజల భాగస్వామ్యం అత్యంత కీలకమని, ప్రతి గ్రామాన్ని డ్రగ్స్ రహిత గ్రామంగా తీర్చిదిద్దేందుకు పోలీసులు నిరంతరం కృషి చేస్తున్నారని తెలిపారు.తల్లిదండ్రులు తమ పిల్లల ప్రవర్తనపై నిత్యం దృష్టి ఉంచాలని,అనుమానాస్పద మార్పులు గమనిస్తే వెంటనే స్పందించాలని సూచించారు.ఈ సందర్భంగా గ్రామ పెద్దలు, యువకులు పోలీసుల చర్యలను అభినందిస్తూ మాదకద్రవ్యాల నిర్మూలనకు పూర్తి సహకారం అందిస్తామని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో పోలీసు సిబ్బంది, డాగ్ స్క్వాడ్ బృందం, గ్రామ పెద్దలు, యువత, స్థానిక ప్రజలు పాల్గొన్నారు.

# చేగూర్ లో భక్తిశ్రద్ధలతో గురుపౌర్ణమి వేడుకలు

సాయిబాబా సేవలో మాజీ ఎంపీపీ శివశంకర్ గౌడ్



**కొత్తూర్ జులై 29 (ప్రజా జ్యోతి)** నందిగామ మండల పరిధిలోని చేగూర్ సాయిబాబా దేవాలయంలో గురుపౌర్ణమి సందర్భంగా ఉమ్మడి మండలాల మాజీ ఎంపీపీ శివశంకర్ గౌడ్ ప్రత్యక పూజలు నిర్వహించారు.అనంతరం డీలర్ శ్రీనివాస్ గౌడ్ ఆధ్వర్యంలో నిర్వహించిన అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్నారు.ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ మంకాల శ్రీశైలం, సర్పంచ్ సాలయ్య, ఉప సర్పంచ్ ఆవుల శివశంకర్, వార్డు సభ్యులు భాస్కర్ గౌడ్, గునుగుర్తి రాజశేఖర్ , సోలిపేట శ్రీనివాస్, పబ్బే ప్రవీణ్, ఎండీ ఖలీద్ , మాజీ వార్డు సభ్యులు పబ్బే శ్రీశైలం, గిరి గౌడ్ , లెంకపోతుల రవి గౌడ్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు పసుల బుచయ్య,గ్రామ కమిటీ అధ్యక్షులు పబ్బే సుధాకర్, మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు వెంకట్ చారి, ఉపాధ్యక్షులు మంగలి మహేష్,గ్రామ పెద్దలు లక్ష్మయ్య,రాజు గౌడ్, యువకులు పబ్బే నరేందర్, ఎర్రోళ్ల ప్రవీణ్,నర్సింగ్, కిరణ్,శివ మహిళలు యువకులు ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# భాకారం జాగీర్ గ్రామ అభివృద్ధే నా లక్ష్యం

## 4, 5 వార్డుల్లో సీసీ రోడ్డ పనులకు శ్రీకారం చుట్టిన సర్పంచ్ వెంకటేష్ గౌడ్



**మొయినాబాద్, జూలై 29 (ప్రజా జ్యోతి)** గ్రామాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేయడమే తమ ప్రధాన లక్ష్యమని భాకారం జాగీర్ గ్రామ సర్పంచ్ ఎల్గని వెంకటేష్ గౌడ్ అన్నారు. గ్రామ ప్రజలకు మెరుగైన మౌలిక వసతులు కల్పిస్తూ, దశలవారీగా ప్రతి వార్డులో అభివృద్ధి పనులు చేపట్టి ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దేందుకు కృషి చేస్తున్నామని పేర్కొన్నారు. రంగారెడ్డి జిల్లా మొయినాబాద్ మండలంలోని భాకారం జాగీర్ గ్రామపంచాయతీ పరిధిలోని 4, 5 వార్డుల్లో సీసీ రోడ్డు నిర్మాణ పనులను సర్పంచ్ ఎల్గని వెంకటేష్ గౌడ్, ఉపసర్పంచ్ సుభాష్ చంద్రబోస్ రెడ్డి, వార్డు సభ్యులతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా గ్రామ ప్రజలు పనుల ప్రారంభానికి హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ గ్రామ ప్రజలకు నిత్యం అందుబాటులో ఉంటూ వారి సమస్యలను ప్రాధాన్యత ఆధారంగా పరిష్కరిస్తామని తెలిపారు. తాగునీరు, రహదారులు, పారిశుద్ధ్యం, విద్యుత్ వంటి మౌలిక సదుపాయాలను మరింత మెరుగుపరుస్తూ గ్రామ సమగ్ర అభివృద్ధికి కట్టుబడి పనిచేస్తామని అన్నారు. గ్రామ పంచాయతీ పాలకవర్గం, అధికారులు, గ్రామ ప్రజల సహకారంతో అభివృద్ధి కార్యక్రమాలను వేగవంతం చేస్తామని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ సుభాష్ చంద్రబోస్ రెడ్డి, పంచాయతీ కార్యదర్శి పుష్పలత, వార్డు సభ్యులు కొంతం నాగేశ్వర్ రెడ్డి, రాయనోళ్ల ఉపేందర్ యాదవ్, బంధి అనిల్, కొండకల్ల శ్రీకాంత్, కొండకల్ల మహేందర్, కరోబార్ జగన్నాథ్, చాకలి శేఖర్, చాకలి రాజు, రమేష్ తదితర గ్రామ ప్రముఖులు, గ్రామస్థులు పాల్గొన్నారు.

# ప్రజల భద్రతే లక్ష్యం.. పోలీసులకు సహకరిస్తాం

సీఐ, ఎస్ఐలను కలిసిన రావులపల్లి సర్పంచ్ గోటూరి రామచంద్రయ్య గౌడ్



**చేవెళ్ల జూలై 29(ప్రజా జ్యోతి):** చేవెళ్ల పోలీస్ స్టేషన్‌లో నూతనంగా బాధ్యతలు స్వీకరించిన సర్కిల్ ఇన్స్పెక్టర్ నరేందర్ రెడ్డి, సబ్ ఇన్స్పెక్టర్ కోటేశ్వర్ రావులను రావులపల్లి గ్రామ సర్పంచ్ గోటూరి రామచంద్రయ్య గౌడ్ ఆధ్వర్యంలో గ్రామ నాయకులు మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా సీఐ, ఎస్ఐలను శాలువాలతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు. గ్రామంలో శాంతిభద్రతల పరిరక్షణకు పోలీసులకు అన్ని విధాల సహకరిస్తామని సర్పంచ్ రామచంద్రయ్య గౌడ్ పేర్కొన్నారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటుచేసుకోకుండా ప్రజల సహకారంతో ముందుకు సాగుతామని తెలిపారు. గ్రామ ప్రజల భద్రత, సమస్యల పరిష్కారానికి పోలీసు శాఖతో సమన్వయంతో పనిచేస్తామని చెప్పారు. కొత్తగా బాధ్యతలు చేపట్టిన అధికారులు రావులపల్లి గ్రామానికి అవసరమైన సహాయ సహకారాలు అందించాలని కోరారు. ఈ సందర్భంగా సీఐ నరేందర్ రెడ్డి, మాట్లాడుతూ.. గ్రామ ప్రజల భద్రతకు ప్రాధాన్యం ఇస్తామని, ప్రజల సమస్యల పరిష్కారానికి ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటామని తెలిపారు. ఈ కార్యక్రమంలో పీఏసీఎస్ డైరెక్టర్ కేసారం నరేందర్, ఉప సర్పంచ్ అనూష అంజన్ కుమార్, నాయకులు బుద్దనోల కృష్ణ ప్రసాద్, విజయ్ కుమార్, భాస్కర్, పి. శ్రీశైలం, బూర్ల మహేందర్, సి. ప్రవీణ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# తలకొండపల్లిలో శ్రీ కాళికాదేవి ఆలయ నిర్మాణానికి భూమి పూజ



**తలకొండపల్లి,జూలై 29 (ప్రజాజ్యోతి)** రంగారెడ్డి జిల్లా తలకొండపల్లి మండల కేంద్ర పరిధిలో నిర్మించనున్న శ్రీ కాళికాదేవి ఆలయానికి బుధవారం మండల నాయకులు భూమి పూజ కార్యక్రమంతో పాటు ఆలయ నిర్మాణానికి శంకుస్థాపన చేశారు.ఆలయ నిర్మాణం పూర్తయిన తర్వాత తలకొండపల్లి గ్రామం ఆధ్యాత్మిక కేంద్రంగా అభివృద్ధి చెందుతుందని,భక్తులకు అన్ని సౌకర్యాలు కల్పించేలా ఆలయ కమిటీ చర్యలు తీసుకుంటుందని నిర్వాహకులు తెలిపారు.ఈ సందర్భంగా గ్రామ అభివృద్ధికి ప్రతి ఒక్కరూ సహకరించాలని,ఆలయ నిర్మాణానికి విరాళాలు అందించాలని కోరారు.భక్తుల సహకారంతో త్వరలో ఆలయ నిర్మాణ పనులు ప్రారంభిస్తామని కమిటీ సభ్యులు పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో తలకొండపల్లి మాజీ జెడ్పీటీసీ పద్మ నరసింహ,మాజీ సర్పంచ్ లలిత జ్యోతయ్య,ఉప సర్పంచ్ నూకం కోటీశ్వర్,వార్డు సభ్యులు పొతుగంటి కుమార్,మల్లీశ్వరి జంగయ్య,ఇటమోని వెంకటేష్,లక్ష్మీకాంత్,గ్రామ పెద్దలు పర్వతాలు,రిక్షా జంగయ్య,రవి డాక్టర్,అమరేందర్,భాష శ్రీను,కుమార్,నవీన్,రాజు,రామకృష్ణ,బద్ర తదితరులు పాల్గొన్నారు.

# పీఆర్టీయూ టిఎస్ నూతన కమిటీ ఎన్నిక



**శామీర్ పేట, జూలై 29, (ప్రజాజ్యోతి)** పీఆర్టీయూ టిఎస్ నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. శామీర్ పేట మండల అధ్యక్షుడిగా దొండ మహేష్, ప్రధాన కార్యదర్శిగా ఆకెళ్ళ గోపాల్ లను ఎన్నుకున్నారు. అపోసియేట్ అధ్యక్షుడిగా రవీంద్రాచారి, ఉపాధ్యక్షుడుగా బి. వెంకటేష్, కార్యదర్శులుగా మధు, రాజా ఎన్నికయ్యారు. మహిళా విభాగములో అసోసియేట్ అధ్యక్షురాలిగా శ్రీలక్ష్మి, మహిళా ఉపా-ద్యక్షురాలిగా బి. శ్వేత, మహిళా కార్యదర్శులుగా మమత, శిరీష లను సభ్యులు ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమానికి పి ఆర్ టి యు టి ఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి సి హెచ్. ఆనందరెడ్డి ముఖ్య అతిగా హాజరై నూతన కార్యవర్గ సభ్యులకు అభినందనలు తెలిపారు.

# 13 నెలలుగా జీతాలు లేవు..

**పాలియేటివ్ కేర్ సిబ్బంది కన్నీటి గాథ**
**క్యాన్సర్ రోగులకు సేవలు.. ఉద్యోగుల కుటుంబాలకు కష్టాలు**
**అప్పులు చేసి బతుకుతున్నాం.. పెండింగ్ వేతనాలు చెల్లించాలని వేడుకోలు**





**చేవెళ్ల జూలై 29(ప్రజా జ్యోతి):** క్యాన్సర్ బాధితులకు సేవలందిస్తూ వారికి అండగా నిలుస్తున్న చేవెళ్ల పాలియేటివ్ కేర్ సెంటర్ సిబ్బంది వేతనాల కోసం ఎదురుచూస్తున్నారు. 13 నెలలుగా జీతాలు అందక కుటుంబ పోషణ భారంగా మారిందని ఉద్యోగులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. చేవెళ్లలోని పాలియేటివ్ కేర్ సెంటర్‌లో పనిచేస్తున్న నలుగురు నాలుగో తరగతి ఉద్యోగులకు ఏడాది దాటినా వేతనాలు అందలేదు. ఒక్కొక్కరికి సుమారు రూ.10 వేల చొప్పున జీతాల బకాయిలు పేరుకుపోయినట్లు తెలుస్తోంది. జీతాలు లేక ఇంటి ఖర్చులు, పిల్లల చదువులు, వైద్య అవసరాలు తీర్చుకోవడం కష్టంగా మారిందని వారు వాపోతున్నారు. రంగారెడ్డి జిల్లాలో క్యాన్సర్ బాధితులకు సేవలందిస్తున్న కీలక కేంద్రంగా చేవెళ్ల పాలియేటివ్ కేర్ సెంటర్ కొనసాగుతోంది. 24 గంటల వైద్య సేవలతో పాటు హోమ్ కేర్ సేవలు అందిస్తూ ఎంతోమంది రోగులకు అండగా నిలుస్తోంది. అలాంటి కేంద్రంలో పనిచేస్తున్న సిబ్బందికే వేతన కష్టాలు రావడం బాధాకరమని పలువురు పేర్కొంటున్నారు. జీతాలు అందక అప్పులు చేసి కుటుంబాలను నెట్టుకొస్తున్నామని సిబ్బంది తెలిపారు. పిల్లల ఫీజులు చెల్లించలేక, కుటుంబ అవసరాలు తీర్చుకోలేక తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని చెప్పారు. ప్రభుత్వం, హెల్త్ కమిషనర్, డీఎంహెచ్‌వో అధికారులు స్పందించి పెండింగ్ వేతనాలు వెంటనే విడుదల చేయాలని కోరారు.

**మా బాధలు కూడా పట్టించుకోండి**

పాలియేటివ్ కేర్ సిబ్బంది స్వప్న మాట్లాడుతూ.. "ప్రాణాలతో పోరాడుతున్న రోగులకు సేవలు అందిస్తున్నాం. కానీ మా కుటుంబాల బాధలను ఎవరూ పట్టించుకోవడం లేదు. జీతాలు రాక అప్పులు చేయడం తప్ప మరో మార్గం లేకుండా పోయింది. వెంటనే పెండింగ్ వేతనాలు చెల్లించి మా సమస్యను పరిష్కరించాలని ప్రభుత్వాన్ని, అధికారులను కోరుతున్నాం" అని ఆవేదన వ్యక్తం చేశారు.

# తిమ్మారెడ్డి గూడ గ్రామంలో ఘనంగా 'జలసిరి' కార్యక్రమం

**కలిసి కట్టుగా పని చేస్తేనే గ్రామ అభివృద్ధి: గ్రామ సర్పంచ్ గుత్తి చెన్నయ్య**
**ప్రతి ఒక్కరూ ఇంకుడు గుంతలు ఏర్పాటు చేసుకోవాలి**



**షాబాద్, జూలై 29(ప్రజాజ్యోతి )** షాబాద్ మండలం తిమ్మారెడ్డి గూడ గ్రామంలో సర్పంచ్ ఆధ్వర్యంలో జలసిరి కార్యక్రమాన్ని బుధవారం విజయవంతంగా నిర్వహించారు.గ్రామ పంచాయతీ కార్యదర్శి స్వప్న మాట్లాడుతూ...రాష్ట్ర ప్రభుత్వం వర్షపు నీటిని పొదుపు చేయడం, భూగర్భ జలమట్టాలను గణనీయంగా పెంచడం లక్ష్యంగా తెలంగాణ జలసిరి'కార్యక్రమాన్ని ప్రారంభించిందని.ప్రతి ఇంటికీ ఒక ఇంకుడు గుంత, ప్రతి పొలానికీ ఒక పంట కుంట (ఫార్మ్ పాండ్), ప్రతి ఊరికీ ఒక ఊట కుంట" అనే నినాదంతో ఈ పథకం ముందుకు సాగుతోంది.భవనాలపై పడే వర్షపు నీటిని నిల్వ చేసే పద్ధతులను ప్రోత్సహిస్తారు.ఎల్‌నినో లేదా కరువు పరిస్థితులను అధిగమించడానికి గ్రామీణ ప్రాంతాల్లో నీటి సంరక్షణను ఒక ప్రజా ఉద్యమంగా మలచడమే దీని ముఖ్య ఉద్దేశం.కేంద్ర ప్రభుత్వం మునుపటి ఉపాధి హామీ చట్టం స్థానంలో వి బి జి ఆర్ ఏ ఏం జి) స్థానంలోఅనే నూతన ఉపాధి హామీ చట్టాన్ని అమలులోకి తెచ్చింది.ఇదివరకు ఉన్న 100 రోజుల ఉపాధి హామీ పనిదినాలను ఈ పథకం ద్వారా 125 రోజులకు పెంచడం జరిగింది.ఈ పథకానికి కేంద్ర ప్రభుత్వం 60% నిధులు ఇస్తుండగా, రాష్ట్ర ప్రభుత్వం 40% నిధులు సమకూరుస్తుంది.రైతుల నాట్లు, కోతల పనుల సమయంలో కూలీల కొరత రాకుండా ఉండేందుకు ఏటా 60 రోజుల పాటు వ్యవసాయానికి ఇబ్బంది కలగకుండా 'అగ్రికల్చర్ హాలిడే పీరియడ్' వర్తింపజేస్తారు. వారానికోసారి వేతనాలు అందుతాయి. వేతనం చెల్లింపులో 15 రోజులకు మించి జాప్యం జరిగితే ఆ నష్టపరిహారం (0.5% వడ్డీతో) చెల్లిస్తారు. ఉపాధి చూపని పక్షంలో భత్యం అందజేస్తారు. ఎక్కువ రోజులు పని లభించడం వల్ల గ్రామీణ పేద, నిరుపేద కుటుంబాలకు ఆదాయ భద్రత లభిస్తుంది.ఈ సందర్భంగా గ్రామ ప్రజలకు వర్షపు నీటి సంరక్షణ, భూగర్భ జలాల పెంపు, పర్యావరణ పరిరక్షణపై అవగాహన కల్పించారు.గ్రామ సర్పంచ్ గుత్తి చెన్నయ్య మాట్లాడుతూ... ప్రతి ఇంటి వద్ద ఇంకుడు గుంతలను ఏర్పాటు చేసుకోవడం ద్వారా వర్షపు నీటిని భూగర్భంలోకి ఇంకించవచ్చని తెలిపారు.సాంకేతిక సహాయకులు శ్రీనివాస్ మాట్లాడుతూ...నీటి వృథాను నివారించడంతో పాటు భవిష్యత్ తరాలకు నీటిని అందించగలం అని అన్నారు.వనరులను కాపాడడం ప్రతి ఒక్కరి బాధ్యత అని అందుకోసం నీటి కుంటలను ఏర్పాటు చేసుకోవాలని దానికి ప్రభుత్వం 6500 రూపాయలు మంజూరు చేస్తున్నట్లు,అలాగే పంట కుంటలకు కూడా ప్రభుత్వం 12,400 రూపాయలు మంజూరు చేస్తున్నట్లు పేర్కొన్నారు.అలాగే పర్యావరణ పరిరక్షణ కోసం మొక్కలు నాటడం, వాటిని సంరక్షించడం,నీటి వనరులను కాపాడడం వంటి కార్యక్రమాల్లో ప్రజలందరూ భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ మిద్దె హరీష్, ఎంపీటీసీ మద్దూరి పాండు,మాజీ ఎంపీటీసీ మద్దూరి మల్లేష్,వార్డ్ సభ్యులు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# వెంకమ్మగూడ గ్రామంలో రోడ్డు దుస్థితిపై గ్రామస్తుల వరి నాట్లు వేసి నిరసన

**వర్షపు నీటితో రహదారి జలమయం.. వెంటనే మరమ్మతులు చేపట్టాలని డిమాండ్**



**షాబాద్ జులై 29(ప్రజాజ్యోతి )** రాత్రి కురిసిన వర్షానికి వెంకమ్మగూడ గ్రామంలోని ప్రధాన రహదారి పూర్తిగా నీటమునిగిపోవడంతో గ్రామ ప్రజలు నిరసనకు దిగారు.
రహదారిపై భారీగా వర్షపు నీరు నిలిచిపోవడంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు.
కొన్ని చోట్ల రోడ్డుపై వరి నాట్లు వేసి వినూత్నంగా నిరసన వ్యక్తం చేశారు.

**ఈ సందర్భంగా గ్రామస్తులు మాట్లాడుతూ.....**

గ్రామానికి మంజూరైన రోడ్డు నిధులు నాయకుల మధ్య సమన్వయం లేకపోవడం వల్ల రద్దు అయ్యాయని ఆరోపించారు. ఆ నిధులు రద్దు కాకపోయి ఉంటే ఇప్పటికి రోడ్డు నిర్మాణం పూర్తయ్యేదని పేర్కొన్నారు.
ప్రస్తుతం సాధారణ వర్షానికే రహదారి పూర్తిగా జలమయమైందని, రోడ్లన్నీ చెరువుల తలపిస్తున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. ఇదే పరిస్థితిలో ఎడతెరిపి లేకుండా వర్షాలు కురిస్తే ఇళ్ల నుంచి బయటకు రావడం కూడా అసాధ్యమవుతుందని ఆందోళన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు, ప్రజాప్రతినిధులు స్పందించి వెంటనే రోడ్డు మరమ్మతులు చేపట్టి, గ్రామ ప్రజల సమస్యను శాశ్వతంగా పరిష్కరించాలని వెంకమ్మగూడ గ్రామస్తులు విజ్ఞప్తి చేశారు.

# కేజ్‌వీల్స్‌తో ట్రాక్టర్లు నడిపితే జరిమానా

**వెంకటాపూర్ ఎస్సై చల్ల రాజు**



**వెంకటాపూర్ జూలై 29 (ప్రజాజ్యోతి):** రోడ్లపై ట్రాక్టర్లు కేజ్‌వీల్స్‌తో తిరిగితే జరిమానా తప్పదని వెంకటాపూర్ ఎస్సై చల్ల రాజు తెలిపారు. బుధవారం ఆయన విలేకరులతో మాట్లాడారు.రోడ్లపై ట్రాక్టర్ కేజీ వీల్స్ తో వెళ్లాలంటే కేజి వీల్స్ కు వెడల్పు పట్టీలు పెట్టుకొని పోవాలని తెలిపారు.ట్రాక్టర్ కేజ్ వీల్స్‌తో రోడ్డుపై తిరిగితే మొదటిసారి రూ.5వేలు, రెండవసారి రూ.10 వేలు జరిమానాతోపాటు ట్రాక్టర్ సీజ్ చేస్తామన్నారు.ట్రాక్టర్ల యజమానులు ప్రభుత్వం కోట్లు ఖర్చు పెట్టి రోడ్లు వేయిస్తే ట్రాక్టర్లు నడిపే వారు కేజ్‌వీల్స్‌ను ఉపయోగించి ధ్వంసం చేయడం సరి కాదన్నారు.నిబంధనలు ఉల్లంఘించి నడిపిస్తే తమకు సమాచారం ఇవ్వాలని ఎస్సై కోరారు.

# ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి సంజయ్ జాజును కలిసిన గుజ్జుల మహేష్

**తలకొండపల్లి,జూలై 29 (ప్రజాజ్యోతి):**తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ ముఖ్య కార్యదర్శి సంజయ్ జాజును బుధవారం హైదరాబాదులోని ఆయన కార్యాలయంలో తలకొండపల్లి మండల కాంగ్రెస్ పార్టీ మాజీ అధ్యక్షుడు గుజ్జుల మహేష్ మర్యాదపూర్వకంగా కలిశారు.అనంతరం వారికి పుష్ప గుచ్ఛం అందజేసి శుభాకాంక్షలు తెలిపారు.ప్రజా ప్రభుత్వంలో ప్రధాన కార్యదర్శిగా సంజయ్ జాజు ఆధ్వర్యంలో రాష్ట్రం మరింత అభివృద్ధి పథంలో కొనసాగాలని ఆకాంక్షించారు.



# ఎస్ఐఆర్ ప్రక్రియలో బీజేపీ ప్రవాస్ యోజన

**కేతిరెడ్డిపల్లిలో బీఎల్ఏలతో సమావేశమైన తూర్పు మాధవ రెడ్డి**



మొయినాబాద్, జూలై 29 (ప్రజా జ్యోతి) ఎస్ఐఆర్ (స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్) ప్రక్రియలో భాగంగా భారతీయ జనతా పార్టీ చేపట్టిన ప్రవాస్ యోజన కార్యక్రమం మొయినాబాద్ మండలంలోని కేతిరెడ్డిపల్లి గ్రామంలో నిర్వహించారు. మండల అధ్యక్షుడు చంద్రశేఖర్ రెడ్డి ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమానికి ప్రవాస్‌గా వచ్చిన తూర్పు మాధవ రెడ్డి హాజరై బూత్ లెవల్ ఏజెంట్లు (బీఎల్ఏలు)తో ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామంలో కొనసాగుతున్న ఎన్యూమరేషన్ ఫారాల ప్రక్రియపై ఆయన వివరాలు తెలుసుకున్నారు. ఇప్పటివరకు ఎంత శాతం ఫారాలు పూర్తి అయ్యాయో అడిగి తెలుసుకోవడంతో పాటు, గ్రామంలో ఒక్క ఓటు కూడా మిస్ కాకుండా ప్రతి అర్హుడి పేరు ఓటరు జాబితాలో నమోదు అయ్యేలా బీఎల్ఏలు కృషి చేయాలని సూచించారు. ప్రతి ఇంటిని సందర్శించి ఓటర్ల వివరాలను క్షుణ్ణంగా పరిశీలించాలని, ఎన్నికల సంఘం నిబంధనలకు అనుగుణంగా ప్రక్రియ పూర్తి చేయాలని సూచించారు. అనంతరం 174వ పోలింగ్ బూత్ పరిధిలో బీఎల్ఏలతో కలిసి భోజనం చేసి అక్కడే బస చేశారు. పార్టీ బలోపేతంతో పాటు ఓటరు నమోదు ప్రక్రియను విజయవంతం చేయడంలో కార్యకర్తలు సమన్వయంతో పని చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో బీఎల్ఏలు రాజేందర్, విఘ్నేష్, పార్టీ కార్యకర్తలు రాఘవేంద్ర రెడ్డి, శ్రీనివాస్, శ్రీకాంత్ రెడ్డి, బలవంత్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# గురువులను, తల్లిదండ్రులను పూజించడం భారతీయ సంస్కృతి గొప్పతనం: జంపన ప్రతాప్ .గురు పౌర్ణిమ సందర్భంగా పలు ఆలయాల్లో ప్రత్యేక పూజలు..

**భక్తులకు తీర్థప్రసాదాల పంపిణీ**



**బోయిన్ పల్లి, జూలై 29.(ప్రజా జ్యోతి):** మనకు జ్ఞానాన్ని అందించిన గురువులు, ఉపాధ్యాయులు, తల్లిదండ్రులను గురు పౌర్ణిమ రోజున స్మరించి పూజించడం భారతీయ సంస్కృతి గొప్పతనమని కంటోన్మెంట్ బోర్డు మాజీ ఉపాధ్యక్షులు జంపన ప్రతాప్ అన్నారు.గురు పౌర్ణిమ పర్వదినాన్ని పురస్కరించుకుని బుధవారం న్యూ బోయిన్‌పల్లి జయనగర్‌లోని సాయిబాబా ఆలయం, మారేడుపల్లిలోని శ్రీ సుబ్రహ్మణ్య స్వామి ఆలయంలను సందర్శించిన జంపన ప్రతాప్ ప్రత్యేక పూజలు నిర్వహించారు. రాష్ట్ర ప్రజలు సుఖసంతోషాలతో ఉండాలని, శాంతి, సౌభాగ్యాలు కలగాలని ప్రార్థించారు.ఈ సందర్భంగా ఆలయ అర్చకులు జంపన ప్రతాప్‌కు ఆశీర్వచనం అందించి, తీర్థప్రసాదాలు అందజేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ, గురువు చూపే మార్గమే జీవితాన్ని ఉన్నత స్థాయికి తీసుకెళ్తుందని, గురువులను గౌరవించడం ప్రతి ఒక్కరి బాధ్యత అని పేర్కొన్నారు.వివిధ ఆలయాల్లో నిర్వహించిన కార్యక్రమాల్లో పూర్ణచందర్, డాక్టర్ భాస్కర్ బాబా, సంతోష్ యాదవ్, రాజేష్ యాదవ్, ముకేశ్ యాదవ్‌తో పాటు ఆలయ కమిటీ సభ్యులు, భక్తులు పాల్గొన్నారు.

# గురు పౌర్ణమి వేడుకల్లో మాజీ కార్పొరేటర్ రాజ్ జేతేందర్ నాథ్ పాల్గొన్నారు



**అల్వాల్ జులై 29 ప్రజా జ్యోతి** గురు పౌర్ణమి పర్వదినాన్ని పురస్కరించుకుని మచబొల్లారం పరిధిలోని కూటియా ఆలయంలో నిర్వహించిన ప్రత్యేక ఆధ్యాత్మిక కార్యక్రమాల్లో మాజీ కార్పొరేటర్, రాజ్ జితేందర్ నాథ్ పాల్గొన్నారు. ఆలయ కమిటీ సభ్యులు, అన్నదాతల ఆహ్వానం మేరకు ఆలయాన్ని సందర్శించిన ఆయన, బాబాకు ప్రత్యేక పూజలు నిర్వహించి ప్రజలందరికీ ఆయురారోగ్యాలు, సుఖసంతోషాలు, శాంతి, సమృద్ధి కలగాలని ప్రార్థించారు.అనంతరం గురు పౌర్ణమి సందర్భంగా నిర్వహించిన అన్నదాన కార్యక్రమంలో పాల్గొని భక్తులకు అన్నప్రసాదాన్ని వడ్డించారు. ఈ కార్యక్రమంలో పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొని భక్తిశ్రద్ధలతో పూజలు నిర్వహించగా, వేడుకలు ఆధ్యాత్మిక వాతావరణంలో ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా పలువురు కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, ఆలయ కమిటీ సభ్యులు, స్థానిక ప్రజాప్రతినిధులు, భక్తులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. కార్యక్రమంలో లడ్డూ రెడ్డి, శ్రీశైలం యాదవ్, శ్రీధర్ రెడ్డి, వెంకటేష్, కొండల్, నవీన్ యాదవ్, భీంరావు, రాజు తదితరులు పాల్గొన్నారు. గురు పౌర్ణమి సందర్భంగా నిర్వహించిన ఈ కార్యక్రమం భక్తులను విశేషంగా ఆకట్టుకుంది.

Printed and Published by V. Srinivas Reddy on behalf of M/s Sai Krishna Publications, Owned by M/s Sai Krishna Publications Printed at Sree Seshasai Enterprises, Plot No. 98/1, Co-operative Industrial Estate, IDA, Gandhinagar, Quthbullapur Mandal, Medchal-Malkajgiri Dist, Telangana. Published at Plot No. 3, Flat No.13, Surya Saroj Apartments, HUDA Complex, Saroornagar Ranga Reddy District.(Hyd) - 500 035, Telangana. Editor : V. SRINIVAS REDDY, cell:9440231967 RNI No. APTEL/2010/36516, prajajyothiadilabad@gmail.com

# అంతర్రాష్ట్ర చైన్ స్నాచింగ్ ముఠా అరెస్ట్

మీడియా సమావేశంలో ఫ్యూచర్ సిటీ కమిషనర్ తరుణ్ జోషి

కేశంపేట పోలీసుల అదుపులో ముగ్గురు నిందితులు..

7 తులాల బంగారు గొలుసులు, మూడు సెల్‌ఫోన్లు, ద్విచక్ర వాహనం స్వాధీనం




**కేశంపేట్ జులై 29 (ప్రజా జ్యోతి)** షాద్‌నగర్: కేశంపేట పోలీస్ స్టేషన్ పరిధిలో చైన్ స్నాచింగ్‌కు పాల్పడుతున్న అంతర్రాష్ట్ర ముఠాను పోలీసులు అరెస్ట్ చేశారు. భవిష్యత్ సిటీ కమిషనరేట్ పరిధిలోని కేశంపేట, కడ్తాల్, మహబూబ్‌నగర్ తదితర ప్రాంతాల్లో జరిగిన చైన్ స్నాచింగ్, ద్విచక్ర వాహనాల చోరీ కేసుల్లో నిందితులుగా ఉన్న ముగ్గురిని పోలీసులు అదుపులోకి తీసుకున్నట్లు ఫ్యూచర్ సిటీ కమిషనర్ తరుణ్ జోషి మీడియాకు తెలిపారు. రంగారెడ్డి జిల్లా షాద్ నగర్ డిసిపి కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో కేసుకు సంబంధించిన వివరాలను వెల్లడించారు. స్థానిక డిసిపి శిరీష రాఘవేంద్ర, ఏసిపి లక్ష్మీనారాయణ, కేశంపేట సీఐ నరహరి తదితరులు మీడియా సమస్యలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా కమిషనర్ తరుణ్ జోషి మాట్లాడుతూ సుమారు 7 తులాల బంగారు గొలుసులు, మూడు మొబైల్ ఫోన్లు, ఒక ద్విచక్ర వాహనం, రెండు కత్తులు స్వాధీనం చేసుకున్నారు.

పోలీసుల వివరాల ప్రకారం.. పంజాబ్ రాష్ట్రానికి చెందిన సుఖ్‌దేవ్ సింగ్ (38), షమ్షేర్ సింగ్ (36), మన్‌ప్రీత్ సింగ్ (24) హార్వెస్టర్ డ్రైవర్లు, కూలీలుగా పనిచేస్తూ తెలంగాణలోని గ్రామీణ ప్రాంతాలపై అవగాహన పెంచుకున్నారు. స్థానిక రహదారులు, గ్రామాలు, మార్గాలు, తప్పించుకునే దారులపై పరిచయం ఏర్పడటంతో సులభంగా డబ్బు సంపాదించేందుకు చైన్ స్నాచింగ్, ద్విచక్ర వాహనాల చోరీలకు పాల్పడినట్లు పోలీసులు తెలిపారు.

**వృద్ధురాలి మెడలోని 4 తులాల బంగారు పుస్తెలతాడు అపహరణ**

జూలై 25న కేశంపేట మండలం సంతాపూర్ గ్రామ శివారులో ఓ వృద్ధురాలు తన మనవరాలితో కలిసి వెళ్తుండగా.. మోటార్‌సైకిల్‌పై వచ్చిన ఇద్దరు దుండగులు దారి అడిగినట్లు నటించి, ఒక్కసారిగా ఆమె మెడలోని 4 తులాల బంగారు పుస్తెలతాడును లాక్కొని పరారైనట్లు పోలీసులు తెలిపారు. అదే రోజు కడ్తాల్ పోలీస్ స్టేషన్ పరిధిలోనూ మరో మహిళను బెదిరించి, కింద పడేసి ఆమె మెడలోని 3 తులాల బంగారు పుస్తెలతాడును అపహరించినట్లు విచారణలో వెల్లడైంది.

**మరో కేసులో చోరీ చేసిన బైక్‌తోనే చైన్ స్నాచింగ్**

జూన్ నెలలో కొత్తకోట ప్రాంతంలో ద్విచక్ర వాహనాన్ని చోరీ చేసి, అదే వాహనంతో చైన్ స్నాచింగ్‌కు పాల్పడినట్లు నిందితులు అంగీకరించినట్లు పోలీసులు తెలిపారు. అనంతరం చోరీ చేసిన బంగారు ఆభరణాలను విక్రయించి డబ్బును పంచుకున్నట్లు వెల్లడించారు. జూలై 23న నాందేడ్ నుంచి సికింద్రాబాద్‌కు రైలులో వచ్చిన నిందితులు, అక్కడి నుంచి మరోసారి నేరాలకు పాల్పడేందుకు సిద్ధమైనట్లు పోలీసులు పేర్కొన్నారు. జూలై 24న మహబూబ్‌నగర్ రైల్వే స్టేషన్ సమీపంలోని ఎస్‌బీఐ ఏటీఎం వద్ద పార్క్ చేసిన హోండా సీడీ–100 ద్విచక్ర వాహనాన్ని చోరీ చేసి, దానితో కేశంపేట, కడ్తాల్ ప్రాంతాల్లో చైన్ స్నాచింగ్‌లకు పాల్పడినట్లు తెలిపారు.

**కేశంపేట ఎక్స్ రోడ్డులో అరెస్ట్**

మరో చైన్ స్నాచింగ్‌కు సిద్ధమవుతున్న సమయంలో విశ్వసనీయ సమాచారం మేరకు జూలై 29న కేశంపేట ఎక్స్ రోడ్డు వద్ద ముగ్గురు నిందితులను పోలీసులు అరెస్ట్ చేశారు.

విచారణలో కేశంపేట, కడ్తాల్, మహబూబ్‌నగర్ టౌన్, కొత్తకోట పోలీస్ స్టేషన్ల పరిధిలో నమోదైన పలు కేసులకు సంబంధించి నిందితులు తమ ప్రమేయాన్ని అంగీకరించినట్లు పోలీసులు తెలిపారు. కేసు ఛేదనలో ఫ్యూచర్ సిటీ పోలీస్ కమిషనర్ డా. తరుణ్ జోషి పర్యవేక్షణలో, షాద్‌నగర్ డివిజన్ ఏసీపీ సిరిషా రాఘవేంద్ర, ఏసీపీ ఎస్. లక్ష్మీనారాయణ, కేశంపేట సీఐ బి. నరహరి, ఎస్ఐ టీ. రాజ్‌కుమార్, కేశంపేట పోలీస్ సిబ్బంది, జోనల్ క్రైమ్ టీమ్ కీలకంగా పనిచేసినట్లు పోలీసుల ప్రకటనలో పేర్కొన్నారు.

ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, అనుమానాస్పద వ్యక్తులు లేదా వాహనాలపై సమాచారం వెంటనే పోలీసులకు అందించాలని, భద్రత కోసం సీసీ కెమెరాల ఏర్పాటును విస్తృతంగా చేపట్టాలని పోలీసులు సూచించారు...

# ఫీజుల బకాయిలపై ఆమనగల్ పట్టణంలో బీజేవైఎం సమరభేరి





**తలకొండపల్లి,ఆమన్‌గల్,జులై 29 (ప్రజాజ్యోతి)** తెలంగాణ రాష్ట్రంలో పెండింగ్‌లో ఉన్న విద్యార్థుల ఫీజు రీయింబర్స్‌మెంట్ మరియు స్కాలర్‌షిప్‌లను వెంటనే విడుదల చేయాలని భారతీయ జనతా యువ మోర్చా నాయకులు డిమాండ్ చేశారు.రాష్ట్ర బీజేపీ,భారతీయ జనతా యువ మోర్చా పిలుపు మేరకు ఆమనగల్ ప్రభుత్వ జూనియర్ కళాశాలలో "ఫీజుల బకాయి బీజేపీ లడాయి" కార్యక్రమం బుధవారం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో భాగంగా విద్యార్థుల నుంచి సంతకాల సేకరణ చేపట్టారు.రాష్ట్రవ్యాప్తంగా 40 లక్షల మంది విద్యార్థులకు రూ.15 వేల కోట్ల రూపాయల ఫీజు రీయింబర్స్‌మెంట్,స్కాలర్‌షిప్‌లు పెండింగ్‌లో ఉన్నాయని బీజేవైఎం నాయకులు తెలిపారు.విద్యార్థుల సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లేందుకే ఈ కార్యక్రమం నిర్వహించామని పేర్కొన్నారు.గత ఐదేళ్లుగా ఒక్కో విద్యార్థికి సంవత్సరానికి రూ.5వేల రూపాయల చొప్పున అందించాల్సిన మొత్తాన్ని ప్రభుత్వం చెల్లించలేదని,మొత్తం రూ.15 వేల కోట్ల రూపాయల బకాయి ఉన్నట్లు వారు ఆరోపించారు.వెంటనే బకాయిలను విడుదల చేయకపోతే యువ మోర్చా ఆధ్వర్యంలో రాష్ట్రవ్యాప్తంగా పెద్ద ఎత్తున ఆందోళనలు చేపడతామని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో జిల్లా బీజేపీ కౌన్సిల్ సభ్యులు మాజీ కౌన్సిలర్ చెక్కల లక్ష్మణ్,ఆమనగల్ బీజేపీ మండల అధ్యక్షులు విక్రమ్ రెడ్డి,బీజేవైఎం రాష్ట్ర నాయకులు భగీరథ,బీజేవైఎం కల్వకుర్తి అసెంబ్లీ కన్వీనర్ పద్మ అనిల్ ముదిరాజ్,ఆమనగల్ బీజేవైఎం మండల అధ్యక్షుడు సందీప్, బీజేవైఎం నాయకులు కటికల శ్రీశైలం యాదవ్,మధు,కర్ణాకర్,రఘుపతి,శేఖర్,రాజు మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

# పట్నం రుక్మమ్మకు అశ్రునివాళి

నాయకులను తీర్చిదిద్దిన గొప్ప ఆదర్శ తల్లి

పట్నం కుటుంబాన్ని పరామర్శించిన ప్రముఖులు







**చేవెళ్ల జూలై 29(ప్రజా జ్యోతి):** పట్నం సోదరుల మాతృమూర్తి పట్నం రుక్మమ్మ మృతి పట్ల పలువురు రాజకీయ ప్రముఖులు సంతాపం తెలిపారు. షాబాద్‌లోని పట్నం కుటుంబ నివాసానికి చేరుకున్న నేతలు ఆమె చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళు లర్పించారు. కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి వ్యక్తం చేశారు. రాష్ట్ర ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షుడు చిన్నారెడ్డి రుక్మమ్మ చిత్రపటానికి పుష్పాంజలి ఘటించి నివాళులర్పించారు. అనంతరం పట్నం మహేందర్‌రెడ్డి, పట్నం నరేందర్‌రెడ్డిలను పరామర్శించారు. ఈ సందర్భంగా ఉస్మానియా విశ్వవిద్యాలయం రోజులలో పట్నం రాజేందర్‌రెడ్డితో తనకున్న అనుబంధాన్ని గుర్తు చేసుకున్నారు. ఆ రోజులు ఎంతో గొప్పవని, రాజేందర్‌రెడ్డి మహానాయకుడని పేర్కొన్నారు. తండ్రి ఆశయాలను కొనసాగించాలని అవినాష్‌రెడ్డికి సూచించారు. పట్నం మహేందర్‌రెడ్డితో తనకున్న అనుబంధాన్ని కూడా గుర్తు చేశారు.

**ప్రజా నాయకులను అందించిన గొప్ప తల్లి: రావుల చంద్రశేఖర్ రెడ్డి**

బీఆర్ఎస్ రాష్ట్ర సీనియర్ నాయకుడు రావుల చంద్రశేఖర్‌రెడ్డి మాట్లాడుతూ.. పట్నం రుక్మమ్మ గొప్ప తల్లి అని కొనియాడారు. ప్రజా నాయకులను తీర్చిదిద్దిన ఘనత ఆమెకు దక్కుతుందన్నారు. షాబాద్‌లో మాజీ జడ్పీటీసీ పట్నం అవినాష్‌రెడ్డి నివాసంలో రుక్మమ్మ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు.

**మహేందర్‌రెడ్డిని పరామర్శించిన భీమ్ భరత్**

చేవెళ్ల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జి పామెన భీమ్‌భరత్ పట్నం మహేందర్‌రెడ్డి, పట్నం నరేందర్‌రెడ్డిలను పరామర్శించారు. షాబాద్‌లోని వారి నివాసానికి వెళ్లి రుక్మమ్మ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అలాగే రంగారెడ్డి జిల్లా మహిళ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలు జ్యోతి భీమ్ భరత్ పట్నం సోదరులను కలిసి ప్రగడ సనుభూతి తెలిపి రుక్మమ్మ చిత్రపటానికి నివాళులర్పించారు. ఈ సందర్భంగా పలువురు నేతలు మాట్లాడుతూ.. రుక్మమ్మ కుటుంబ విలువలను కాపాడుతూ గొప్ప నాయకులను తీర్చిదిద్దిన ఆదర్శ తల్లిగా నిలిచారని కొనియాడారు.ఈ కార్యక్రమాల్లో రాజేంద్రనగర్ బీఆర్ఎస్ ఇన్‌చార్జి పట్లోళ్ల కార్తీక్‌రెడ్డి, బీఆర్ఎస్వీ రాష్ట్ర నాయకుడు గెల్లు శ్రీనివాస్ యాదవ్, వికారాబాద్ నాయకుడు రామచంద్రారెడ్డి, పట్నం రినీష్‌రెడ్డి, హితీష్‌రెడ్డి, సహకార సంఘం చైర్మన్ చల్లా శేఖర్‌రెడ్డి, కొలన్ ప్రభాకర్‌రెడ్డి, నరసింహారెడ్డి, టీపీసీసీ అధికార ప్రతినిధి గౌరి సతీష్, టీపీసీసీ కార్యదర్శులు రామ్‌రెడ్డి, షాబాద్ మండల అధ్యక్షుడు పెంటారెడ్డి, మాజీ సర్పంచ్ రవీందర్, మండల వర్కింగ్ ప్రెసిడెంట్ చెన్నయ్య, రషీద్ పటేల్, మొయినాబాద్ మండల అధ్యక్షుడు సత్యనారాయణ, మాజీ అధ్యక్షుడు మానయ్య తదితరులు పాల్గొన్నారు.

# మృతురాలి కుటుంబానికి ఉప్పల ట్రస్టు ద్వారా ఆర్థిక సాయం అందజేత



**తలకొండపల్లి,జూలై 29 (ప్రజాజ్యోతి)** రంగారెడ్డి జిల్లా తలకొండపల్లి మండల కేంద్రానికి చెందిన తుమ్మ అచ్చమ్మ అనారోగ్యంతో మంగళవారం మరణించారు.ఈ విషయం తెలుసుకున్న ఉప్పల చారిటబుల్ ట్రస్ట్ అధినేత,మిషన్ భగీరథ మాజీ వైస్ ప్రెసిడెంట్ ఉప్పల వెంకటేష్ బుధవారం మృతురాలి కుటుంబాన్ని పరామర్శించారు.ఈ సందర్భంగా మృతురాలి కుటుంబానికి ప్రగాఢ సంతాపం తెలియజేసి,ఆ కుటుంబానికి ఆర్థిక సహాయంగా రూ.3వేల రూపాయలు అందజేశారు.కుటుంబానికి అన్ని విధాలుగా అండగా ఉంటామని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ లలిత జ్యోతయ్య, ఉప సర్పంచ్ నూకం కోటీశ్వర్ ముదిరాజ్,వార్డు సభ్యులు వెంకటేష్ యాదవ్,పి. కుమార్,రవికుమార్, రాములు,మల్లేష్, కృష్ణయ్య,ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

# ఎస్ఐఆర్‌లో ఓటర్ల డిజిటలైజేషన్ జోరు

చేవెళ్ల నియోజకవర్గంలో 77.99 శాతం పూర్తి

చేవెళ్ల ఆర్డీఓ పార్థసింహారెడ్డి



**చేవెళ్ల, జూలై 29(ప్రజా జ్యోతి):** ప్రత్యేక సమగ్ర ఓటర్ల జాబితా సవరణ (ఎస్ఐఆర్) ప్రక్రియలో చేవెళ్ల అసెంబ్లీ నియోజకవర్గం ముందుకు సాగుతోంది. ఇప్పటివరకు 77.99 శాతం ఓటర్ల వివరాల డిజిటలైజేషన్ పూర్తయినట్లు ఆర్డీఓ కె. పార్థసింహారెడ్డి తెలిపారు. బుధవారం రాజకీయ పార్టీల ప్రతినిధులతో నిర్వహించిన సమావేశంలో ఆర్డీఓ మాట్లాడుతూ.. నియోజకవర్గంలో మొత్తం 2,73,883 మంది ఓటర్లు ఉండగా, 2,13,606 మంది వివరాలను డిజిటలైజ్ చేసినట్లు చెప్పారు. ఇంకా 21,052 మంది ఓటర్ల వివరాలు పెండింగ్‌లో ఉన్నాయని వెల్లడించారు. మండలాల వారీగా చూస్తే చేవెళ్లలో 81.40 శాతం, శంకర్‌పల్లిలో 81.18 శాతం, నవాబుపేటలో 81.06 శాతం, మొయినాబాద్‌లో 79.63 శాతం, షాబాద్‌లో 77.97 శాతం డిజిటలైజేషన్ పూర్తయిందన్నారు. మున్సిపాలిటీల్లోనూ ప్రక్రియ కొనసాగుతోందని తెలిపారు. శంకర్‌పల్లి మున్సిపాలిటీలో 71.55 శాతం, మొయినాబాద్‌లో 72.89 శాతం, చేవెళ్ల మున్సిపాలిటీలో 73.36 శాతం పురోగతి నమోదైందన్నారు. ఎస్ఐఆర్ ప్రక్రియను నిర్ణీత గడువులోగా పూర్తి చేసేందుకు అధికారులు చర్యలు తీసుకుంటున్నారని ఆర్డీఓ తెలిపారు. రాజకీయ పార్టీల ప్రతినిధులు, బూత్ స్థాయి ఏజెంట్లు సహకరించాలని కోరారు.

# నూతన సీఐని కలిసిన రజక సంఘం నేతలు



**చేవెళ్ల జూలై 29(ప్రజా జ్యోతి):**చేవెళ్ల పోలీస్ స్టేషన్ నూతన సీఐగా బాధ్యతలు స్వీకరించిన నరేందర్ రెడ్డిని చేవెళ్ల మండల రజక సంఘం నాయకులు మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా సీఐకి శాలువా కప్పి సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. మండలంలో శాంతిభద్రతల పరిరక్షణకు పోలీసులకు తమ సహకారం ఎల్లప్పుడూ ఉంటుందని సంఘం నాయకులు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో రజక సంఘం నాయకులు జంగయ్య, శ్రీనివాస్, వెంకటయ్య, శ్రీనివాస్, పాండు, న్యాలట మాజీ ఉప సర్పంచ్ శ్రీశైలం తదితరులు పాల్గొన్నారు.

# కారు ఢీకొట్టడంతో వ్యక్తి దుర్మరణం



**శామీర్ పేట్, జూలై 29,(ప్రజాజ్యోతి)** కారు ఢీకొని వ్యక్తి దుర్మరణం చెందిన సంఘటన మంగళవారం రాత్రి శామీర్ పేట్ పోలీస్ స్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం మూడు చింతలపల్లి మున్సిపల్ అనంతారం గ్రామానికి చెందిన షేక్ జమీల్ తన టీవీఎస్ ఎక్సెల్ పై కిరాణా సామాన్లు తేవడానికి వెళ్ళాడు. తిరిగి ఇంటికి వస్తుండగా లక్ష్మాపూర్ కు చెందిన కావలి మల్లేష్ మద్యం మత్తులో తన కారును అజాగ్రత్తగా, అతివేగంగా నడిపి ఎదురుగా వచ్చి జమీల్ టీవీఎస్ ఎక్సెల్ కు ఢీకొట్టాడు. దీంతో జమీల్ తలకి తీవ్రరక్త గాయం కావడంతో వెంటనే చికిత్స నిమిత్తం ఆర్. వి. యం. ఆస్పత్రికి తరలిస్తుండగా మార్గ మధ్యలోనే మృతి చెందాడు. ఈ విషయంపై మృతుని కుమారుడు పిర్యాదు మేరకు శామీర్ పేట పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

# హోంగార్డ్ కుటుంబానికి ఆర్థిక సాయం చెక్కును అందచేసిన సిపి



**వరంగల్, జులై 29 (ప్రజాజ్యోతి):** ఆకస్మికంగా మరణించిన హోంగార్డ్ కుటుంబానికి వరంగల్ పోలీస్ కమిషనర్ ఎన్. శ్వేత ఐపిఎస్ చేతుల మీదుగా ఐదు లక్షల ఆర్థిక సాయం చెక్కును బుధవారం సీపీ కార్యాలయంలో అందజేశారు. రాష్ట్ర పోలీస్ శాఖకు సహాయ సహకారాలను అందిస్తున్న హోంగార్డ్స్ ఆకస్మికంగా గాని లేదా ప్రమాదాల్లో మరణిస్తే సిబ్బంది కుటుంబాల సంక్షేమాన్ని దృష్టిలో వుంచుకొని, మరణించిన హోంగార్డ్స్ కుటుంబాలకు ఐదు లక్షల రూపాయల ఆర్థిక సాయాన్ని అందించాలని రాష్ట్ర పోలీస్ విభాగం ఉత్తర్వులు జారీ చేసింది. ఇందులో భాగంగా దుగ్గొండి పోలీస్ స్టేషన్ పరిధిలో హోంగార్డ్ గా విధులు నిర్వహిస్తూ గత ఏడాది ఆకస్మికంగా మరణించిన పి. శ్రీనివాస్ రెడ్డి భార్యకు పోలీస్ కమిషనర్ ఆర్థిక చెక్కును అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎ.ఆర్ అదనపు డీసీపీ శ్రీనివాస్, హోంగార్డ్స్ ఆర్ ఐ చంద్రశేఖర్ పాల్గొన్నారు.

# ఉర్దూ అకాడమీ ఆస్తులను ప్రైవేటు సంస్థలకు అప్పగించడం మానుకోవాలి

### టికేఎస్ఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సయ్యద్ వలి



**ఆత్మకూరు, జులై 29 (ప్రజాజ్యోతి):** తెలంగాణ ఉర్దూ అకాడమీకి చెందిన కోట్ల రూపాయల విలువైన ప్రభుత్వ భూమిని ప్రైవేటు సంస్థకు అప్పగించడం సరికాదని తురక కాశ సంక్షేమ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సయ్యద్ వలి అన్నారు. 30 సంవత్సరాల పాటు లీజుకు ఇచ్చేందుకు మైనారిటీ సంక్షేమ శాఖ జారీ చేసిన జీవో 20 ను వెంటనే రద్దు చేయాలని డిమాండ్ చేశారు. రంగారెడ్డి జిల్లా శేరిలింగంపల్లిలోని 1.04 ఎకరాల భూమిని 30 ఏళ్ల రూ.5 వేలకు మాత్రమే లీజుకు ఇవ్వడం పట్ల ఆయన అనుమానం వ్యక్తం చేశారు. ప్రజా ప్రకటన లేకుండా, పోటీ టెండర్లు లేకుండా లీజు ఇవ్వడం పారదర్శకతకు విరుద్ధమని పేర్కొన్నారు. ప్రభుత్వం తక్షణమే స్పందించి జీవోను ఉపసంహరించు కోవాలకోరారు. అలా జరగని పక్షంలో మైనారిటి సోదరులను ఏకం చేసి ఉద్యమిస్తామని ప్రభుత్వాన్ని హెచ్చరించారు.

# నీటి సంరక్షణ గ్రామాభివృద్ధికి బాట



**ములుగు జూలై 29(ప్రజా జ్యోతి) :** నీటి సంరక్షణ గ్రామాభివృద్ధికి బాట అని జంగాలపల్లి గ్రామ సర్పంచ్ ముదతనపల్లి మోహన్ అన్నారు.ములుగు మండలం జంగాలపల్లి గ్రామపంచాయతీలో బుధవారం గ్రామసభను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ మోహన్ మాట్లాడుతూ ఈ గ్రామసభలో జలసిరి కార్యక్రమం కింద ఇంకుడు గుంతలు, ఊటకుంట ఫీడర్ ఛానల్, పంటకుంటలు, కమ్యూనిటీ ఇంకుడు గుంతలు, రైతు జననిధి, బోర్‌వెల్ రీఛార్జ్ గుంతల నిర్మాణం , భూగర్భ జలాల సంరక్షణ వంటి అంశాలపై గ్రామస్తులకు అవగాహన కల్పించారు. అదేవిధంగా ఎన్నికల స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ (ఎస్ ఐ ఆర్ ) కార్యక్రమంలో భాగంగా ఓటరు జాబితా సవరణలు, తొలగింపులు, అభ్యంతరాలు , దరఖాస్తుల సమర్పణకు ఇది చివరి అవకాశం అని గ్రామ ప్రజలకు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ చింతల మానస-కిషోర్, వార్డు సభ్యులు, రెవెన్యూ ఇన్‌స్పెక్టర్ యుగేందర్ రెడ్డి, పంచాయతీ కార్యదర్శి శ్రీధర్, అంగన్‌వాడీ టీచర్లు, మహిళా సంఘాల సీఏలు, ఆశా వర్కర్లు, గ్రామపంచాయతీ సిబ్బంది , గ్రామస్తులు పాల్గొన్నారు

# నేడు పలు ప్రాంతాల్లో విద్యుత్ అంతరాయం



**బోయిన్ పల్లి,జూలై 29.(ప్రజా జ్యోతి):** టీజీఎస్‌పీడీసీఎల్ సీబీడీ--బోయిన్‌పల్లి సిటీ--ఎ× పరిధిలో నిర్వహణ పనులు, చెట్ల కొమ్మల తొలగింపు కార్యక్రమం చేపట్టనున్నందున గురువారం పలు ప్రాంతాల్లో విద్యుత్ సరఫరా తాత్కాలికంగా నిలిపివేయనున్నట్లు విద్యుత్ శాఖ అధికారులు తెలిపారు. చిన్నతోకట్ట, గన్‌రాక్, బోయిన్‌పల్లి సబ్‌స్టేషన్ల పరిధిలోని పంచవటి కాలనీ, పార్క్ వ్యూ ఎన్‌క్లేవ్, అంజయ్య నగర్, విమల్ (ఐ ఏ ఎఫ్) ఫీడర్లకు సంబంధించిన ప్రాంతాల్లో ఉదయం 10 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు విడతల వారీగా విద్యుత్ సరఫరా నిలిపివేస్తామని పేర్కొన్నారు. ప్రజలు అవసరమైన ముందస్తు ఏర్పాట్లు చేసుకుని విద్యుత్ శాఖకు సహకరించాలని అధికారులు విజ్ఞప్తి చేశారు.

# కాంగ్రెస్ కుటుంబంలోకి తిరిగి వచ్చిన వార్డ్ సభ్యుడు ఇస్లావత్ లక్ష్మణ్



**తలకొండపల్లి,జూలై 29 (ప్రజాజ్యోతి)** అపోహలతో బీఆర్ఎస్ వైపు వెళ్లిన తలకొండపల్లి మండల పరిధిలోని వీరన్నపల్లి గ్రామానికి చెందిన గ్రామ వార్డు సభ్యులు ఇస్లావత్ లక్ష్మణ్ కాంగ్రెస్ నాయకుల చర్చల అనంతరం తిరిగి బుధవారం కాంగ్రెస్ పార్టీలో చేరారు.గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మిన్నాల వెంకటయ్య,సర్పంచ్ కడారి రామకృష్ణ యాదవ్,ఉప సర్పంచ్ రాఘవేందర్ యాదవ్,దావీద్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు వార్డ్ సభ్యులు మిన్నాల ఈదమ్మయ్యలు కలిసి వార్డు సభ్యులు లక్ష్మణ్ ఇంటికి వెళ్లి పార్టీ సిద్ధాంతాలు వివరించారు. అనంతరం లక్ష్మణ్ మాట్లాడుతూ తండా అభివృద్ధి,గ్రామాభివృద్ధి కోసం జీవితాంతం కాంగ్రెస్ తోనే ఉంటానని వెల్లడించారు.సర్పంచ్ నాయకత్వంలో ప్రజలకు సేవ చేస్తాను" అని లక్ష్మణ్ తెలిపారు.ఈ సందర్భంగా నాయకులు లక్ష్మణ్ గారికి కాంగ్రెస్ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు.

# చిన్న జీయర్ స్వామి వారి 46వ చాతుర్మాస్య వ్రత దీక్ష,గురు పూర్ణిమ వేడుకలు

### చిన్న జీయర్ స్వామి ఆశ్రమంలో ?ఘనంగా గురు పూర్ణిమ, శ్రీ విష్ణు సహస్రనామ పారాయణం





**రాజేంద్రనగర్, జూలై 29 (ప్రజా జ్యోతి)** ?అత్యంత భక్తిశ్రద్ధలతో వైభవంగా ప్రారంభమైన 46వ చాతుర్మాస్య వ్రత దీక్ష.?గురు పూర్ణిమ మరియు చాతుర్మాస్య పర్వదినాన్ని పురస్కరించుకుని ప్రత్యేక కార్యక్రమాలు ?శ్రీ విష్ణు సహస్రనామ పారాయణంతో మార్మోగిన దివ్య సన్నిధి.
?ఆధ్యాత్మిక చైతన్యానికి కేంద్ర బిందువుగా నిలిచే త్రిదండి చిన్న శ్రీమన్నారాయణ రామానుజ జీయర్ స్వామి వారి 46వ చాతుర్మాస్య వ్రత దీక్ష అత్యంత భక్తిశ్రద్ధలతో ప్రారంభమైంది. దీనికితోడు పవిత్రమైన గురు పూర్ణిమ పర్వదినం మరియు చాతుర్మాస్య దీక్షను పురస్కరించుకుని భక్తుల సమక్షంలో శ్రీ విష్ణు సహస్రనామ పారాయణం అత్యంత వైభవంగా నిర్వహించారు.
?ఈ ఆధ్యాత్మిక వేడుకల్లో భాగంగా చిన్న జీయర్ స్వామి వారి దివ్య సన్నిధిలో వేద పండితులు, రుత్వికులు మరియు భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని సంయుక్తంగా శ్రీ విష్ణు సహస్రనామ పారాయణం చేశారు. భగవన్నామ స్మరణతో ప్రాంగణమంతా మార్మోగింది.
?ఈ సందర్భంగా గురు పూజల ప్రాధాన్యతను, చాతుర్మాస్య దీక్షా నియమాలను వివరిస్తూ... గురువే సర్వస్వమని, భగవంతుని చేరుకోవడానికి గురుకృప ఎంతో అవసరమని ఉద్ఘాటించారు. ఆచరిస్తున్నట్లు నిర్వాహకులు తెలిపారు. ఈ వేడుకలకు విచ్చేసిన భక్తులకు తీర్థప్రసాద వితరణ మరియు ప్రత్యేక పూజా కార్యక్రమాలు కన్నులపండువగా జరిగాయి.

# లచ్చనాయక్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు



**?చెన్నారావుపేట జూలై 29( ప్రజా జ్యోతి)** మండల కేంద్రంలోని ధర్మతండా గ్రామపంచాయతీ సర్పంచ్ బోడో రవి నాయక్ తండ్రి లచ్చనాయక్ సంవత్సరిక కార్యక్రమం బుధవారం జరిగింది. ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి మాజీ సర్పంచ్ అంగోతు అరుణ వీరసింగ్, పుల్లయ్యపోడు మాజీ సర్పంచ్ బోడ సమ్మ నాయక్ పూలమాలలు వేసి నివాళులర్పించారు.ఈ కార్యక్రమంలో బాలు నాయక్ టీచర్, లింగమూర్తి, తన్వేస్ తదితరులు పాల్గొన్నారు.

# నాయి బ్రాహ్మణ సేవాసంఘం రాష్ట్ర సమన్వయ కమిటీ అధ్యక్షులుగా కానుగుల దశరథం నియామకం

### కాంగ్రెస్ పార్టీ నాయకుల ఆధ్వర్యంలో కానుగుల దశరథంకు ఘన సన్మానం



**తలకొండపల్లి,జూలై 29 (ప్రజాజ్యోతి)** నాయి బ్రాహ్మణ సేవాసంఘం రాష్ట్ర సమన్వయ కమిటీ అధ్యక్షులుగా తలకొండపల్లి కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కానుగుల దశరథం ఇటీవల నియమితులయ్యారు.ఈ సందర్భంగా బుధవారం కాంగ్రెస్ పార్టీ నాయకుల ఆధ్వర్యంలో కానుగుల దశరథంను శాలువ పూలమాలతో సన్మానించి శు భాకాంక్షలు తెలిపారు.నూతన బాధ్యతలతో సంఘాన్ని మరింత బలోపేతం చేసి,నాయి బ్రాహ్మణ సామాజిక వర్గ అభివృద్ధికి కృషి చేస్తారని ఈ సందర్భంగా నాయకులు ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో మాజీ వ్యవసాయ మార్కెట్ కమిటీ ఉపాధ్యక్షులు గుర్రం కేశవులు,ఏఎంసీ డైరెక్టర్ తాళ్ల రవీందర్,స్థానిక సర్పంచ్ రాజు రామ్ చెందర్ తోటు పలువురు స్థానిక నాయకులు తదితరులు ఉన్నారు.

# నీటి పొదుపుతోనే భవిష్యత్‌కు భరోసా

- కుమ్మెర సర్పంచ్ అనురాధ
- జలసిరి పనులకు శ్రీకారం

కుమ్మెరలో సామాజిక ఇంకుడు గుంతల నిర్మాణానికి శంకుస్థాపన



**చేవెళ్ల జూలై 29(ప్రజా జ్యోతి):** నీటి సంరక్షణకు ప్రాధాన్యం ఇస్తూ కుమ్మెర గ్రామ పంచాయతీలో జలసిరి కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు. కార్యక్రమంలో భాగంగా సామాజిక ఇంకుడు గుంతల నిర్మాణ పనులకు గ్రామ సర్పంచ్ అనురాధ, ఉప సర్పంచ్ జూలూరి పాండు గౌడ్‌తో కలిసి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా సర్పంచ్ అనురాధ మాట్లాడుతూ.. వర్షపు నీటిని సంరక్షించడం ద్వారా భూగర్భ జలమట్టాలను పెంచుకోవచ్చని తెలిపారు. నీటి వనరుల పరిరక్షణ కోసం చేపడుతున్న ఇంకుడు గుంతల నిర్మాణం గ్రామానికి ఎంతో ఉపయోగకరంగా ఉంటుందన్నారు. రానున్న రోజుల్లో నీటి కొరత తలెత్తకుండా ముందస్తు చర్యల్లో భాగంగా జలసిరి కార్యక్రమాన్ని సమర్థవంతంగా అమలు చేస్తున్నామని పేర్కొన్నారు. గ్రామ ప్రజలు కూడా నీటి పొదుపు, సంరక్షణలో భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు.
కార్యక్రమంలో గ్రామ పంచాయతీ సిబ్బంది, గ్రామస్తులు పాల్గొన్నారు.

# పల్లవి కిడ్జ్‌లో ఘనంగా గురుపౌర్ణమి వేడుకలు

### గురువులకు గౌరవం.. చిన్నారుల సందడి

### ఆకట్టుకున్న విద్యార్థుల సాంస్కృతిక ప్రదర్శనలు



**చేవెళ్ల జూలై 29 (ప్రజా జ్యోతి):** గురుపౌర్ణమి సందర్భంగా పల్లవి కిడ్జ్ స్కూల్‌లో ప్రత్యేక వేడుకలను ఘనంగా నిర్వహించారు. గురువుల పట్ల గౌరవం, కృతజ్ఞతను చాటుతూ చిన్నారులు చేసిన సాంస్కృతిక ప్రదర్శనలు ఆకట్టుకున్నాయి. ఈ సందర్భంగా విద్యార్థులు పాటలు, నృత్యాలు, ప్రసంగాలతో తమ ప్రతిభను ప్రదర్శించారు. చిన్నారుల ఉత్సాహం, ఆత్మవిశ్వాసం, సృజనాత్మకత కార్యక్రమానికి ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. విద్యార్థుల ప్రతిభను చూసిన ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు అభినందించారు.
ఈ సందర్భంగా పాఠశాల యాజమాన్యం మాట్లాడుతూ.. విద్యార్థుల జీవితాలకు గురువుల మార్గనిర్దేశం ఎంతో కీలకమని తెలిపారు. విలువలతో కూడిన విద్యను అందిస్తూ చిన్నారుల భవిష్యత్‌ను తీర్చిదిద్దేందుకు కృషి చేస్తున్నామని పేర్కొన్నారు.
గురువుల ఆశీస్సులు, ఉపాధ్యాయుల ప్రోత్సాహంతో ప్రతి విద్యార్థి ఉన్నత లక్ష్యాలను చేరుకుని జీవితంలో విజయ శిఖరాలను అధిరోహించాలని ఆకాంక్షించారు.
కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు, సిబ్బంది, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.